# నేడు సింహ వాహనంపై శ్రీవారు

కదిరి, మేజర్ న్యూస్ :

శ్రీమద్ లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాలలో భాగంగా (బుధవారం రాత్రి) శ్రీవారు సింహ వాహనంపై తిరుమల వీధులలో విహరిస్తారు. ఉదయం తిరు వీధులలో మంటపోత్సవం అర్చకులు నిర్వహిస్తారు. రాత్రి కి స్వామివారికి ప్రత్యేక పూలతో అలంకరణ గావించి, సింహ వాహనంపై అధిరో హింప చేసి తిరు వీధుల్లో ఊరేగించ నున్నారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా పట్టణానికి చెందిన లక్ష్మీ దేవమ్మ, రుక్మిణమ్మ, మాడిశెట్టి వీరయ్య, నిర్మలమ్మ, నరసయ్య, విజయలక్ష్మి, బెంగళూరుకు చెందిన నిరంజన్ వ్యవహరించనున్నారు.




18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

బుధవారం | 12 మార్చి 2025 | పేజీలు 14


# 117 చర్యలకు రంగం సిద్ధం!

## చైర్మన్ ఆదేశాలతో అధికారుల్లో కొత్త జోష్

- అనధికారిక వెంచర్ దారుల్లో వణుకు పుడుతున్న వైనం
- ఆ వెంచర్ల ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరే అవకాశం
- అహుడా చైర్మన్ తొలి అడుగులపై ఆసక్తిగా ప్రజానీకం





ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా అహుడా పంచా యతీ అనుమతి లేకుండా అనధి కారంగా ఏర్పాటు చేసిన వెంచర్లపై 'మేజర్ న్యూస్' వరుస కథనాలు ప్రచురిస్తున్నది పాఠకుల కు విదితమే. తమదైన రీతిలో 'నేటి దినపత్రిక సూర్య' బృందం ఈ అనధికారిక వెంచర్ల వల్ల ప్రభుత్వానికి జరుగుతున్న నష్టాన్ని వివరిస్తూ అటు పంచాయతీ, ఇటు అహుడా అధికారులను అప్రమత్తం చేస్తూ చర్యలు తీసుకునేలా ముం దుకు సాగుతుంది. అందులో భాగమే ఈ కథనం 117 చర్యల కు రంగం సిద్ధం సింగనమల నియోజకవర్గంలోని బుక్కరా యసముద్రం మండలం దయ్యాల కుంటపల్లి గ్రామానికి సమీపంలో దాదాపు 7 ఎకరాల్లో ఓ అనధికా రిక వెంచర్ ఏర్పాటుచేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ భూమి క్రయ విక్రయాలు జరుగుతున్నాయని అందులో స్పష్టంగా తెలియజేశాము.

ఈ కథనంపై స్పందించిన అహుడా అధికారులు, చైర్మన్ వరుణ్ ఆదేశాల మేర కు చర్యల దిశగా అడుగులు వేస్తున్నారని తెలిసింది. ఇప్పటికే ఈ అనధికారిక వెంచర్‌కు సంబంధించి హెచ్చరిక నోటీసులు కూడా జారీకి సిద్ధమయ్యాయనీ, నేడో రేపో హెచ్చరిక బోర్డు ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసి ఎవరు ఈ అనధికారిక వెంచర్లో ( ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేని ) ప్లాట్లు కొనుగోలు చేయకుండా చర్యలు తీసుకుంటామని అహుడా అధికారులు 'మేజర్ న్యూస్'కు తెలియజేశారు.

అనంతపురం, మేజర్ న్యూస్



## హంద్రీనీవా 36సి ప్యాకేజీ పనులు
# వెంటనే చేపట్టండి

### అసెంబ్లీలో ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : హంద్రీనీవాలో అంతర్భా గమైన 36సి (అవులదట్ల ఉపకాలువ) ప్యాకేజీ పనులు వెంటనే చేపట్టాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో మంగళవారం ఆయన మాట్లాడుతూ హంద్రీనీవా పనుల కోసం 2021 జూన్ ఏడో తేదీన ప్రభుత్వం జారీ చేసిన 29వ నెంబర్ ఉత్తర్వుల మేరకు రూ.6124 కోట్లకు పాలనా ఆమోదం ఇచ్చిందన్నారు. ఆ నిధు లు అందుబాటులో ఉన్నందున తిరిగి పాలన, ఆర్థిక ఆమో దంతో పనిలేకుండా 36 సి ప్యాకేజీని అందులోనే కలుపుకొని పనులు వేగంగా జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవా లని నీటిపారుదల శాఖ మంత్రికి

మిగతా 3లో

గిరిజన గురుకుల పాఠశాలలో

## ఐదవ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి

- 6,7,8,9 తరగతుల్లో బ్యాక్ లాగ్ సీట్లకు ధరఖాస్తుల ఆహ్వానం
- ఈనెల 25 దరఖాస్తుకు ఆఖరి తేదీ, ఏప్రిల్ 4న ప్రవేశ పరీక్ష
- జిల్లా గిరిజన సంక్షేమ అధికారి బి. రామాంజినేయులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: జిల్లా లోని గుత్తి మండలం గొల్లలదొడ్డి (సేవాఘడ్) గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి నూతన ప్రవేశాల కోసం అర్హత పరీక్షకు జిల్లాలోని గిరిజ న విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజనసంక్షేమ అధికారి రామాంజినేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి ఐదవ తరగతి లో 80సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఈసీట్లలో రిజర్వేషన్ ప్రకారం ఎస్సీలకు 78శాతం, ఎస్టీ 12శాతం, బీసీ-5 శాతం, ఓసి-2శాతం, ఏఈక్యూ-3శాతం సీట్లు

02

# మా బాధలు ఆలకించండి మంత్రివర్యా!



## హంద్రీనీవా కాల్వకు లైనింగ్ చేస్తే మేము నష్టపోతాం

- జలవనరుల శాఖ మంత్రికి సిద్ధరాంపురం గ్రామస్థుల విజ్ఞప్తి
- ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి మంత్రిని కలిసిన గ్రామస్థులు
- రంగంపేట నుంచి తూముచెర్ల మధ్య బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు

చెన్నేకొత్తపల్లి :( మేజర్ న్యూస్) హంద్రీనీవా కాలువకు లైనింగ్ చేస్తే మా గ్రామ పరిధిలోని పంటలకు నీరందక తీవ్రంగా నష్టపో తామని ఆత్మకూరు మండలం సిద్ధరాంపురం గ్రామస్థులు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వద్ద ఆవేదనను వ్యక్తం చేశారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి గ్రామస్థులు వెలగపూడిలోని మంత్రి ఛాంబర్ కు వెళ్లారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ అంశం.. దాని వలన కలిగే పరిణామాల గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఒకప్పుడు చుక్క నీరు లేక ఇబ్బందులు పడ్డ తమ ప్రాంతంలో హంద్రీనీవా నీరు రాకతో రెండు, మూడు సంవత్సరాలకే భూగర్భ జలాలు పెరిగి.. వీటి పంటలు సాగు చేసినట్టు వివరించారు. ప్రస్తుతం 7 నుంచి 10 సంవత్సరాల వయస్సు గల చెట్లు ఉన్నాయని.. వీటితో పాటు మామిడి, అంజూర, దానిమ్మ, పంటలు కూడా వందల ఎకరాలలో సాగుచేశా రన్నారు. ఈ పంటలపై

మిగతా 3లో



### గుంతకల్లు సబ్ డివిజన్ పోలీసు అధికారులతో
# నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

- జవాబుదారీగా పని చేసి ప్రజలతో సత్సంబంధాలు మరింత మెరుగుపరుచుకోవాలని జిల్లా ఎస్పీ సూచనలు
- ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పెంచండి... యూ.ఐ కేసులు తగ్గించండి
- రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయండి.. సైబర్ నేరాల అవగాహనకు ప్రాధాన్యత ఇవ్వండి
- మహిళల భద్రతకు ప్రాధాన్యత నిచ్చి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించండి
- గంజాయి, తదితర మాదక ద్రవ్యాల అనర్థాలపై విద్యార్థులు, ప్రజల్లో విరివిగా అవగాహన చేయండి

జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో గుంతకల్లు సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ

మిగతా 2లో

## శివక్రిష్ణ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గర్భిణులకు పౌష్టిక ఆహారం



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల ప్రభుత్వ వైద్యశాలలో వైద్య పరీక్షలకు హాజరైన గర్భిణీ మహిళలకు శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ బొందల వాడ శివక్రిష్ణచౌదరి ఆధ్వర్యంలో ఉచిత భోజన సదుపాయం కల్పించడం జరిగింది. ఈసందర్భంగా ట్రస్టువారు మాట్లాడుతూ గర్భిణీ మహిళలకు పౌష్టిక ఆహారం అందించే అవకాశం రావడం సంతోషకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రమేష్, సూరి, సాయి, ముత్తు, నాగరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు విధిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గర్భవతులు విధిగా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, దీంతోపాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని భుజించాలని, అప్పుడే సుఖ ప్రసవంతో పాటు తల్లి బిడ్డ ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని వైద్యాధి కారులు డాక్టర్ పి వి అనికేత్, డాక్టర్ లక్ష్మీ చందన తెలిపారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రధానమంత్రి రక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హాజరైన గర్భవతులకు డాక్టర్లు పలు రకాల పరీక్షలు నిర్వహించారు. వారి స్థితిగతులను నమోదు చేసి అవసరమైన మందులను అందజేశారు. హెల్త్ ఎడిటర్ వెంకటరమణ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు సమతుల ఆహారాన్ని తీసుకోవాలని, తద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరిగి తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని అవగాహన కల్పించారు. ముఖ్యంగా పోషకాహార లోపం వల్ల గర్భవతి, బాలింతలు రక్తహీనతకు, అధిక రక్తపోటుకు గురి అవుతారని, పోషక విలువలు కలిగిన తాజా ఆకకూరలు, కూరగాయలు, పప్పు దినుసులు ఉంచాలని, దీంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగా లభించే మునగాకు అత్యంత ప్రయోజనకరమని, దీనిలో అధిక మొత్తంలో ఖనిజ లవణాలు, విటమిన్లు, పీచు పదార్థాలు కలిగి ఉండడం వల్ల గర్భవతులు పలు రకాల అనారోగ్య సమస్యల నుంచి బయటపడేందుకు అవకాశం ఉంటుందన్నారు. గర్భవతులు పాలిచ్చు తల్లులు అంగన్వాడి కేంద్రంలో ఉచితంగా లభించే అత్యంత పోషక విలువలు కలిగిన ఉడికించిన కోడిగుడ్డు, చిక్కీలు, ఎండు ఖర్జూరాలు, పాలు ఇతర పదార్థాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించుకోవాలని, 108,102 వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు చౌడప్ప, నాగరత్న, ఎంఎల్ హెచ్ పి పవన్ కళ్యాణ్, చందన, దివ్య, మౌనిక, ల్యాబ్ టెక్నీషియన్ భవాని, ఫార్మసిస్ట్ హరిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండల నుంచి అధిక సంఖ్యలో యువత పోరుకు కదలిరండి - మండల వైసీపీ నాయకులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ఈ నెల 12వ తేదీన అనంతపురంలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో జరుగుతున్న యువత పోరుకు అధిక సంఖ్యలో విద్యార్థులు, నిరుద్యోగులు తరలి రావాలని మండల వైఎస్సార్ సీపీ నాయకులు తెలిపారు. బెలుగుప్ప మాజీ కన్వీనర్ శ్రీనివాసులు ఇంటిలో విలేకర్ల సమావేశం నిర్వహించి, అనంతరం వైసిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులు యువతకు తోడుగా వైఎస్ఆర్సిపి నిలుస్తుందని ఈ నెల 12వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు అనంతపురంలోని జడ్పీ కార్యాలయం నుంచి "యువత పోరు" ర్యాలీ ప్రారంభమవుతుందని ఈ ర్యాలీ సప్తగిరి సర్కిల్, మీదగా కలెక్టరేట్ కు చేరుకొని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తారని తెలిపారు. కావున మండలం నుంచి అధిక సంఖ్యలు విద్యార్థులు వారి తల్లితండ్రులు నిరుద్యోగ యువత తరలివచ్చి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని నాయకులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శివలింగప్ప, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు, మండల యూత్ ఉపాధ్యక్షుడు సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూల ప్రసాద్, మండల యూత్ సెక్రెటరీ సంతోష్ నాయక్, నాయకులు వెంకటేశులు, గంగ్యా నాయక్, తిప్పు నాయక్, తిప్పేస్వామి నాయక్ (బొద్దు) నరిగన్న, గురుమూర్తి రెడ్డి, పాతన్న ఎన్ఎస్ శీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలతో భవిష్యత్తు అంధకారం

### మండల వైద్యాధికారి డాక్టర్ కృష్ణ సౌమ్య రెడ్డి



కూడేరు మేజర్ న్యూస్ : కుడేరు మండల కేంద్రంలోని కె జి వీపి పాఠశాలలో మంగళవారం హెల్త్ ఎడ్యుకే టర్,ఎస్ యం డి . షఫీ , కుడేరు వైద్యాధికారి డాక్టర్ క్రిష్ణ సౌమ్య రెడ్డి పాల్గొని విద్యార్థులకు బాల్యవివాహాలు మరియు టీనేజ్ ప్రెగ్నెన్సీ ల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత్నూ బాలవివాహాలు చేసుకుంటే భవిష్యత్తు అంధకారము అని తెలిపారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు, నిండాకే పెళ్లి చేయాలని అంతకంటే తక్కువ వయస్సులో పెళ్లిళ్లు చేయడం వల్ల అనేక శారీరిక, మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. బల్య వివాహాల వలన పిల్లల చదువు తో పాటు కెరీర్ పాడై భవిష్యత్ అంధకారం అవుతుందనని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోలేరని ,టీనేజ్ ప్రెగ్నెన్సీ లకు కారణమవుతుంది తెలిపారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ వలన తల్లిపిల్లలలో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, శారీరిక మానసిక సమస్యలకు కారణమవుతాయని అన్నారు. మానసిక ఒత్తిడి, శారీరిక అనారోగ్యంతో పాటు తొందరగా వృధ్యాపం మీదపడడం పిల్లలలో తక్కుక బరువుకల పిల్లలు పుట్టడం, నెలలు నిండని పిల్లలు పుట్టడం ,పుట్టాక అనారోగ్య సమస్యలతో మరణించడం జరుగుతుందని వివరించారారు. కావున విద్యార్థులు పెళ్లికి తొందర పడకుండా చదువుపై దృష్టి సారించాలని ,ఎవరైనా తల్లిదండ్రులు బలవంతపు బాల్య వివాహానికి పాల్పడితే 1098 నెంబర్ కి ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం లింగవివక్ష నిర్మూలన పి సి పిఎన్డిటి చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేజీవీపి ప్రిన్సిపాల్ ఉమాదేవి,ఏఎన్యంలు సుశీలబాయి, చంద్రకళ, యంఎల్ హెచ్ పి కరిష్మా ఇతర ఉపాధ్యాయులు, ఆశాలు మాధవి, సుమలత, హెల్త్ సూపర్వైజర్ యశోద పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో అర్ధాంతరంగా ఆగిన అంగన్వాడి భవన నిర్మాణ పనులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అంగన్వాడి కేంద్రం పనులు ఐసిడియస్ అధికారుల నిర్లక్ష్యంతో అర్ధాంతరంగా ఆగిపోయాయి. 2023 లో ఎస్సీ కాలనీలో అంగన్వాడి భవన నిర్మాణ పనులు చేపట్టారు.ప్రభుత్వం భవన నిర్మాణానికి రూ.7 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది. అయితే ఎమైందో ఏమో గాని ఆ పనులు అర్ధాంతరంగా మధ్యలోనే నిలిపి వేశారు.ప్రస్తుతం భవనం చుట్టూ ముళ్ళ చెట్లతో నిండిపోయింది.చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో ఆ భవనం కాస్తా శిథిలావస్థకు చేరే పరిస్థితిలో ఉన్నట్లు పలువురు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎస్సీ కాలనీలో అర్ధాంతరంగా ఆగిపోయిన అంగన్వాడి కేంద్రం నిర్మాణం పూర్తి చేసి చిన్నారులకు ఉపయోగంలోకి తీసుక రావాలని ఎస్సీ కాలనీ వాసులు కోరుకుంటున్నారు.

## గుంతకల్లు సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

▸▸ మొదటి పేజీ తరువాయి



జగదీష్ నిర్వహించారు. ఈ సబ్ డివిజన్ పరిధిలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలు ఇతర కేసుల నమోదు, చేధనల గురించి పోలీస్ స్టేషన్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, సీడీ ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, ఫోక్సో, రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 కేసులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్బిడబ్ల్యు, ఎన్సిడబ్ల్యు ఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి స్టేషన్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష చేశారు. కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండీ ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలి. ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి. ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు తీసుకోవాలి. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి. రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించండి అని తెలిపారు. రాంగ్ రూట్లో వచ్చు వాహనాలపై, ఓవర్లోడ్, ట్రిపుల్ రైడ్, హెల్మెట్ లేకుండా మరియు రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారులపై ఈ చలాన ద్వారా ఫైన్లు విధించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు అధికంగా చోటు చేసుకుంటున్నా యని ఈ నేపథ్యంలో ప్రజల్లో అవగాహన చేయడం వారిని అప్రమత్తం చేయడమే మన కర్తవ్యం అని గుర్తెరిగి ప్రతి ఒక్కరు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. విజిబుల్ పోలీసింగ్ పెంచాలని...తద్వారా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సులువవుతాయని సూచనలు చేశారు. ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసులు పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుంది అని తెలిపారు. ఈ సమా వేశంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, సిఐలు క్రాంతికుమార్, చిన్నగౌస్, రాజు, మనోహర్, మస్తాన్, ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, మహానంది మరియు సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

## హీరేహాళ్ ఉన్నత పాఠశాలలో బందోబస్తు నిర్వహించిన ఏఎస్సై రామ్మోహన్



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యం లో మండలంలో పోలీసులు పకడ్బందీగా చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణలో భాగంగా ఏఎస్సై రామ్మోహన్ తననిధులను నిర్వర్తించడం. ఎండలను లెక్కచేయకుండా తన కృషి పట్టుదల,హౌరా అనిపించే విధంగా విధులు నిర్వర్తించాడు. పోలీసు లంటనే కష్టానికి నాంది. అలాంటిది పోలీసులు విరోచితంగా సమాజం కోసం ఎంతో కృషి పోరాటం, ఎనలేనిదిన్నారు. ఏ ఎస్ఐ రామ్మోహన్ విధులు పట్ల మండల ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గిరిజన గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి

▸▸ మొదటి పేజీ తరువాయి

కేటాయింపు జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్ష కోసం హెచ్ఐటిపి:// టిడబ్ల్యూఆర్ఎస్సీఈటి. ఏపీసీఎఫ్ఎస్ఎస్. ఇన్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో ఈనెల 25 తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 6న సేవాఘఢ్ గురుకుల పాఠశాలలో వ్రాత పరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా విద్యార్థులకు గురుకుల పాఠశాలలో సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు.సేవాఘడ్ గిరిజన గురుకుల పాఠశాల లో 6,7,8,9 తరగతుల్లో కూడా బ్యాక్ లాగ్ ఖాళీసీట్లు ఉన్నాయని, ఈ సీట్లను ఎస్టీ విద్యార్థులతో మాత్రమే భర్తీ చేయనున్నట్లు ఆయనతెలిపారు. అడ్మిషన్లు కావాల్సిన విద్యార్థులు సంబంధిత వైబ్సైట్లోనే ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజినేయులు తెలిపారు. గిరిజన విద్యార్థులు మరిన్ని వివరాల కోసం సేవాఘడ్ ప్రిన్సిపల్ ఫోన్ నెం. 9885369079, 8978239363, 9550655840కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## రిజర్వ్ స్థలంలో నిర్మించిన కట్టడాల తొలగింపు

### ఆగ్రహం వ్యక్తం చేసి అడ్డుపడిన మహిళలు



రాయదుర్గం, మేజర్ న్యూస్ : పట్టణంలోని మల్లాపురం లే అవుట్ లో ఉన్న రిజర్వ్ సైట్ లో ఇళ్ల నిర్మాణాల కోసం నిర్మించిన బెస్మెంట్లను మంగళవారం రెవెన్యూ అధికారులు తొలగించారు. 9 కట్టడాలను తొలగించినట్లు వీఆర్ఓ చిత్తయ్య తెలిపారు. ఆ స్థలాలను వార్డు ఇంచార్జులు ఇళ్లు లేని నిరుపేదలకు ఇచ్చినట్లు బాధిత మహిళలు తెలిపారు. వార్డు ఇంచార్జులు ఇచ్చిన స్థలంలో ఇళ్లు నిర్మించుకుందామని పునాదులు తవ్వి, బేస్ మెంట్ లు నిర్మించే వరకు మీన మేషాలు లెక్కపెట్టిన అధికారులు, ఇప్పుడు వచ్చి తొలగించడం ఏంటని బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి సొంతింటి కలను సాకారం చేసుకునే క్రమంలో బేస్ మెంట్ నిర్మించుకున్నామన్నారు. అయితే రెవెన్యూ అధికారులు జేసీబీలతో వచ్చి కూల్చడం దుర్మార్గమని విమర్శించారు. వార్డు ఇంచార్జులు స్థలం చూపితేనే నిర్మాణాలు చేపట్టామని, మేమేమి దౌర్జన్యంగా ఆక్రమించుకోలేదన్నారు. మాకు కలిగిన నష్టాన్ని ఎవరు పూడ్చుతా రంటూ ప్రశ్నించారు. మాకు కలిగిన నష్టాన్ని పరిహారంగా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అయితే కొన్ని కట్టడాలను మాత్రమే పడగొట్టి, మిగిలిన అక్రమ కట్టడాలను తొలగించకపోవడంలో ఆంతర్యమేమిటని వారు ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు మాకు న్యాయం చేయాలని వారు కోరారు.




# అన్న నుంచి ప్రాణ రక్షణ కల్పించండి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఇంటి విషయంలో తన సొంత అన్న నుంచి ప్రాణ హాని ఉందని, రక్షణ కల్పించి న్యాయం చేయాలని పామిడి సీఐ యుగంధర్‌ను వేడుకున్నా.. న్యాయం చేయలేదని పామిడి చెందిన మహాదేవ్ వేడుకున్నారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. పామిడిలోని డోర్‌నెంబర్ 1-2872లో తన తండ్రి నుంచి వచ్చిన సొంతింటిలో తాను 30 ఏళ్లుగా నివాసం ఉంటున్నానన్నారు. అయితే తన అన్న పర్వతయ్య తనకు తెలియకుండా మరొక వ్యక్తికి ఇంటిని విక్రయించి తనపై దౌర్జన్యం చేస్తున్నారన్నారు. ఈ ఇంటికి సంబంధించి ప్రస్తుతం గుత్తి కోర్టులో వాదనలు జరుగుతున్నాయన్నారు. తన అన్న పర్వతయ్య కుటుంబ సభ్యులతో కలిసి తనపై దాడి చేసి హత్య చేయడానికి వచ్చారని ఆరోపించారు. ఆసుపత్రిలో చికిత్స పొంది.. పామిడి పోలీసుస్టేషన్‌కు వెళ్లి కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేస్తే, ఫిర్యాదు తీసుకోకుండా సీఐ యుగంధర్ తనపై ఇష్టానుసారంగా మాట్లాడారన్నారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశామని, తనకు న్యాయం చేయాలని మీడియా ఎదుట వేడుకున్నారు. సమావేశంలో తన చెల్లెలు లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# హంస వాహనంపై ఖాద్రీశుడు





**కదిరి, మేజర్ న్యూస్:** ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి శ్రీవారు హంస వాహనంపై తిరుమాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణానికి చెందిన తోటం శెట్టి రాజగోపాల్ శెట్టి ఉభయదారులు వ్యవహరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహించిన అనంతరం హంస వాహనంపై శ్రీవారు తిరుమాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని భక్తులు దర్శించు కొని పునీతులయ్యారు. ముక్కోటి దేవతలు తమ వంతు సహకారాన్ని బ్రహ్మోత్సవాలు అందించే ప్రక్రియలో భాగంగా బ్రహ్మ తన వాహనమైన హంసను శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పంపుతారని భక్తుల విశ్వాసం. పాలలో ఉన్న నీటిని హంస వేరు చేసినట్లే... స్వామివారిని దర్శించుకున్న వారిలో స్వామివారు చెడును తొలగించి మంచిని సంప్రాప్తి స్తారని ప్రతీతి. హంస వాహనంలో ఉన్న స్వామివారిని దర్శించుకునేందుకు పట్టణ ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఏవి నరసింహచార్యులు, ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, అధికారులు పాల్గొన్నా రు. స్వామివారి ఉత్సవాల సందర్భంగా కదిరి డిఎస్పీ ఆధ్వర్యంలో పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.

# ‘మొండి’ తీరు వివాదాస్పదమే అంటున్న మండల ప్రజలు

- అధిష్టానం పలుమార్లు హెచ్చరించిన తీరు మార్చుకొని మొండి
- పార్టీ అధికారంలోకి వచ్చిన కొన్ని రోజులకే నేను రాజీనామా చేస్తానంటూ డ్రామాలుకు తెరలేపిన మొండి
- పార్టీ పెద్దలు నచ్చ చెప్పారంటూ మరో పోస్ట్ వాట్సాప్ లో పెట్టి తన రాజీనామాను వెనుక తీసుకుంటున్నట్లు పోస్ట్ చేసిన మొండి
- కొన్ని రోజుల క్రితం సోమలాపురం పట్టాల విషయంలో తాసిల్దార్ ముని వేలు పై నోరు పారేసుకున్న ఎంపీటీసీ మొండి మల్లికార్జున
- అధికారం మదంతో విర్రవీగుతున్న మొండి
- రిపోర్టర్ పైనే ఎదురు దాడికి దిగిన ఎంపీటీసీ సోదరుడు



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం లో కి వచ్చిన తరువాత సోమలాపురం ఎంపీటీసీ మొండి మల్లికార్జున బెదిరింపులకు దిగడం ఆయనకు అలవాటుగా మారిపోయింది అనడంలో సందేహం ఏమి లేదు. సోమలాపురం రైల్వే స్టేషన్ నుంచి ఇనుప ఖనిజం మెటీరియల్ ( మైన్స్ ) మండలంలో కర్మాకారాలకు వెళుతుంటుంది. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తన పరిధిలో ఉండే సోమలాపురం ఎంపీటీసీ రైల్వే స్టేషన్ బాగోలేదని, దుమ్ము దూళితో నిండిపోయిందని దీంతో అసహనం వ్యక్తం చేశాడు అప్పట్లో ఆయన. అయితే ప్రెస్ మీట్ పెట్టి రాజీనామాకు నేను సిద్ధమంటూ కొన్ని రోజులు హల్చల్ చేశాడు . అనంతరం పార్టీ పెద్దలు సముదాయించడంతో ఆయన వెనక్కి తగ్గాడు. ఎందుకు తగ్గాల్సి వచ్చిందంటే ఆయనకు సోమలాపురం మైన్స్ నుంచి నెల నెల మామూలు రావడంతోనే వెనుక తగ్గిందని ప్రజలు అప్పట్లో గ్రామస్తులు ఆరోపించారు. ఈ క్రమంలో తెదేపా పార్టీలో క్రయశీలకంగా ఉండండి మల్లికార్జున వ్యవహార శైలి నచ్చక పెద్దలు కూడా ఆయననే దూరం పెట్టారని చర్చ మండలంలో నడుస్తోంది. అయితే “నేటి దినపత్రిక సూర్య “ తన అక్షరాల నిజాన్ని మండల ప్రజల ముందు నిలబెట్టింది ఆయనను. గత నెల రోజుల క్రితం పూలకుర్తి కొండకు వెళ్లి మట్టిని తరలించే ప్రయత్నంలో భాగంగా చెయ్యగా అక్కడ స్థానికంగా ఉండే నాయకులు అడ్డుకున్నారు. తనకు అనుకూలంగా ఉండే మరో పార్టీ నాయకులతో ఎంపీటీసీ కలిసి ఈ మట్టి దందాకు తెర లేపాడు. ఇదేం అడిగితే తన సోదరుడు మొండి నాగరాజు వాట్సాప్ గ్రూపులో హల్చల్ చేస్తూ రిపోర్టర్ శివప్రసాద్‌ను ని బెదిరించి ప్రయత్నం చేస్తున్నారు. న్యాయపరంగా వెళ్తాం కోర్టుల్లో కేసుల్లో వేస్తాం. మాదే ప్రభుత్వము ఉండేది నేను ఇరికించి పారేస్తాం. నీకు అడ్డు ఎవరు వచ్చేది అంటూ హుకం ఒక జారీ చేస్తున్నారు. ఈ రకంగా సూర్య రిపోర్టును బెదిరిస్తూ అధికారాన్ని అడ్డం పెట్టుకొని అధికార మదంతో అర్ధరాత్రి వేళ రిపోర్టర్లు బెదిరించి రిపోర్టర్ బాగోతం బయటపెడతామంటూ బెదిరింపులకు పాల్పడడం ఎంతవరకు సమంజసం అంటూ మండలంలో చర్చనీయంశమైంది. సూర్య రిపోర్టర్లకు ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని సన్న కెల్లే ప్రయత్నం చేస్తుండలోపుతో పాటు ఎంపీటీసీ మొండి చేస్తున్న దూకుడుకు అధిష్టానం బ్రేకులు వేసిన ఆయనకు సిగ్గు లేదని ప్రజలు అనుకుంటున్నారు. సోమలాపురంలో ఏది ఏం జరిగినా ఆయనకు వివరించే వార్త రాయాలంటూ ఆయన సన్నాయి నొక్కల నొక్కుతున్నాడు. ఈ సన్నాయి మొక్కలు రిపోర్టర్ ను బెదిరించడం వరకే మాత్రమే అంతే కాదండో, ఇదివరకే పట్టాల విషయంలో ఇన్చార్జి తాసిల్దార్ ముని వేలు పై దుర్భాషలాడడం కూడా దుమారం లేపింది. మండల మెజిస్టేషన్ దుర్భాషలాడం కూడా ఒక సంచలనంగా ఆయన ప్రవర్తన తీరు అఘోర అగమ్యాచారంగా మారింది అనడంలో సందేహం లేదు. అధికారుల పట్ల దురుసు ప్రవర్తన వలన మండలంలో ఆయన నోటికి అడ్డు అదుపు లేకుండా పోతుంది అనడంలో సందేహం ఏం లేదు. మండల రెవెన్యూ అధికారులను బెదిరించే స్థాయికి ఎదగడం తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని సొంత పార్టీ నాయకులను కూడా బెదిరించడం ఎంతవరకు సమంజసంతో పలువురు మండలంలో చర్చ నిమిషమైంది. పార్టీ పెద్దలు ఎన్నిసార్లు ఎంపీటీసీ కు మొట్టకాయలు వేసిన ఆయన తీరు మారకపోవడంతో పార్టీ పెద్దలు కూడా ఆయనను దూరంగా పెట్టారని చర్చ జరుగుతోంది. హీరేహాళ్ మండలంలో చెర్లోపల్లి నుంచి ఎంపీటీసీగా ఆయన గెలుపు పొందాడు. అయితే పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తనకున్న మర్యాదను, తన చేతులతో తానే పొడుచుకున్నట్లు చందంగా ఆయన తీరు ఉంది. అధికారులపై దురుస ప్రవర్తన, ప్రజలపై అనవసరమైన ఆరోపణలు చేయడంలో ఆయనకు ఆయనే దిట్ట. కూటమి ప్రభుత్వం వచ్చిన కొన్ని రోజులకే ఎంపీటీసీగా తాను రాజీనామా చేస్తున్నట్లు వాట్సాప్ మద్యమాలలో ఆయనే స్వయంగా పోస్ట్ చేశాడు. అయితే పార్టీ పెద్దల నుంచి ఒత్తిడి ఉంది కనుక నేను రాజీనామా చేయనని మరో పోస్ట్ పెట్టి సంచలనంగా మారాడు మండలంలో. అనంతర పరిణామం ప్రక్రియ పరిశీలించినట్లయితే రాజకీయంగా కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దూకుడుగా ప్రవర్తించడం, అధికారులు తీరును ఎండగడుతూ ఆయన కాయనే బాసుగా నిరూపించుకున్నాడు ఎంపిటిసి. కొన్ని రోజుల క్రితమే మట్టి దందాను ఆయన ప్రొద్దు బలంతోనే మరో పార్టీకి సంబంధించిన ఇతర వ్యక్తులను మధ్యవర్తిగా పెట్టుకుని వాళ్ళ ద్వారా ఈయన దందాకు తెర లేపాడు. ఈ క్రమంలోనే సూర్య వార్త సోమవారం ప్రచురించిన వార్తకు స్పందిస్తూ వాట్సాప్ గ్రూప్ లో తన సోదరుడు రిపోర్టర్ పెట్టిన దానికి తప్పుడు వార్త అంటూ బదులిచ్చుడం ఎంతవరకు సమంజసం అంటూ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ దందా చేసేది చేసి రిపోర్టర్ ను బెదిరించడం ఎంతవరకు సమంజసం అంటూ మండల ప్రజలు విసుక్కుంటున్నారు. ఇప్పటికైనా ఆయన దందాపై సూర్య నిఘా పెట్టడం పై ఆయన ఏకంగా బెదిరింపులకే దిగడం, మా పార్టీ అధికారంలో ఉంది నేను అనుకుంటే ఏమన చేయగలను అంటూ ఒక జారీ చేయడం ఆయన చేస్తున్న రాజకీయానికి అంతా ఇంత కాదంటూ మండల ప్రజలు విసుక్కుంటున్నారు. ఇప్పటికైనా ఎంపీటీసీ తన నోటి దురుస ప్రవర్తనను మార్చుకోవాలంటే మండల ప్రజలు హితువు పలుకుతున్నారు.





# అట్టహాసంగా జననేత టిసి వరుణ్ జన్మదిన వేడుకలు...

- దేవాలయాల్లో ప్రత్యేక పూజలు...
- నేత్ర బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరం
- నిరాశ్రయుల ఆశ్రమంలో వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ...
- కేక్ లు కట్ చేసి సంబరాలు జరుపుకున్న శ్రేణులు

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** జననేత, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి సి వరుణ్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. మంగళవారం ఉదయం అనంతపురం కోర్టు రోడ్డు లోని వరదాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరుణ్ పేరిట స్వామివారికి సింధూర అర్చన భావించారు. వేదమంత్రోచరణాల తో ఆలయ రుత్వికులు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం సాయి నగర్ నిత్ర బ్లడ్ బ్యాంక్ లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని టీసీ వరుణ్ మాతృమూర్తి నీరజ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు కార్యకర్తలు రక్తదానం చేశారు. కమలానగర్ నిరాశ్రయుల ఆశ్రమంలో వృద్ధులకు టి సి వరుణ్ మాతృమూర్తి నీరజ చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. జనసేన పార్టీని బలోపేతం చేస్తూ.. అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్న టీసీ వరుణ్ నాయకత్వం వర్ధిల్లాలని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దపెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా సహాయ కార్యదర్శిలు జయమ్మ, అవుకు విజయకుమార్, నగర ప్రధాన కార్యదర్శి మేదర వెంకటేష్, హుస్సేన్, నగర కార్యదర్శిలు కుమ్మర మురళి, విశ్వనాథ్, సంపత్, నగర సహాయ కార్యదర్శి ఆకుల అశోక్, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, వీరమహిళలు దాసరి సరిత, శైలజ, శరణ్య, మరియు నాయకులు మహేష్ యాదవ్, మల్లీ, ప్రసాద్, గోవర్ధన్, ఉదయ్, విజయ రాయల్, సోము, బాబు తదితరులు పాల్గొన్నారు.



## విజయలక్ష్మి కుటుంబానికి అండగా ఉంటాం

### – సంతాప సభలో మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర పాలక సంస్థ ప్లానింగ్ సెక్రటరీగా పనిచేస్తూ అకాల మరణం పొందిన విజయలక్ష్మి కుటుంబానికి అండగా ఉంటామని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు.నగర పాలక సంస్థ ప్లానింగ్ సెక్రటరీగా పనిచేస్తూ అకాల మరణం పొందిన విజయలక్ష్మి సంతాప సభను మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బీమేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కోగటం విజయ భాస్కర్ రెడ్డి కమిషనర్ బాలా స్వామి లతో కలసి విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని తొందరపాటు నిర్ణయాలతో జీవితాన్ని కోల్పోవడం బాధాకరమన్నారు. ఉద్యోగులు ఒత్తిడిని తగ్గించుకోవాలని సూచించారు. సమర్ధవంతంగా విధులను నిర్వర్తించే విజయలక్ష్మి మరణం బాధాకరమన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిల్ కుమార్ రెడ్డి,అబూసాలేహా,సైఫుల్లా బేగ్,వెంకట రమణ,శేఖర్ బాబు, చంద్ర లేఖ, శ్రీనివాసులు,డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు,ఎస్ఈ చంద్ర శేఖర్,ఎంహెచ్ఓ విష్ణుమూర్తి,వైసీపీ నాయకులు కుళ్లాయి స్వామి తోపాటు కార్యాలయ సిబ్బంది,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు విశిష్ట సంఖ్యకై పేర్లు రిజిష్టర్ చేసుకోండి : ఏడీఏ



రాయదుర్గం, మేజర్ న్యూస్: వ్యవసాయరంగాన్ని డిజిటలైజేషన్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం పట్టాదారు పాసుపుస్తకం కలిగి ఉన్న రైతులకు 11 నెంబర్లు గల విశిష్ట గుర్తింపు సంఖ్య ఇవ్వనున్న సందర్భంగా ప్రతి రైతు మీ పరిధిలోని రైతుసేవా కేంద్రంలో రిజిష్టర్ చేసుకోవాలని ఏడీఏ లక్ష్మానాయక్ రైతులకు పిలుపునిచ్చారు. మండలంలోని రాతిబావి వంక( బొందనకల్లు) , కొంతానపల్లి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన రైతులకు సూచించారు. రైతులు పేర్లు నమోదు చేసుకోవడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలైన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ,, పెట్టుబడి, ఎరువుల రాయితీ తో పాటు పంటల రుణాలు, పంటల భీమా, కనీస మద్దతు ధరతో పాటు వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధ శాఖల సేవల ద్వారా లబ్ది పొందే అవకాశం ఉందన్నారు. విశిష్ట సంఖ్య కోసం నమోదు చేసుకోవడానికి పట్టాదారు పాసుపుస్తకంతో పాటు, ఆధార్ కార్డు, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నెంబర్ తీసుకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ మహేంద్ర, ఆయా గ్రామాల సర్పంచ్ లు , రైతులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన టిడిపి కౌన్సిలర్ సతీష్ కుమార్



హిందూపురం మేజర్ న్యూస్: కదిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మ రథోత్సవ వేడుకల్లో భాగంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను 18 వ వార్డు టిడిపి కౌన్సిలర్ సతీష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పుట్టపర్తి విమానాశ్రయంలో మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక పూల హారం వేసి శాలువా కప్పి సన్మానించారు. నారా లోకేష్ సతీష్ ను ఆప్యాయంగా పలకరించి ఆ లింగం చేసుకున్నారు.

## ఘనంగా అహుడా ఛైర్మన్ జన్మదిన వేడుకలు

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సిహె సి)లో మంగళవారం జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ జన్మదిన వేడుకలు జనసేన నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్కట్ చేసి తమ నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ శివకార్తీక్ రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చిలకల రాజగోపాల్, పూజారి లక్ష్మీదేవి, టీడీపీ విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, జనసేన నాయకులు వడ్డేరాము, సూరి, వేణు, షేక్షావలి, ఖాజా, లాయర్ సతీష్, కొట్టాల రామాంజనేయులు, నక్కల రామాంజనేయులు, శరత్ బాబు, లాలు స్వామి, శీనప్ప, మధు, సంపత్తు, సాయి, సుబ్బు, సిద్ధ, శివరాం, ధనుంజయ, సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గవి మఠం బ్రహ్మోత్సవాలు విజయవంతం

### – దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్, మేనేజర్ కె.రాణి





ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉరవకొండ గవి మఠం బ్రహ్మోత్సవాలు విజయవంతానికి తమ వంతు విధులు నిర్వర్తించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తమ వంతు బాధ్యత వహించి, అన్ని విధాల సహకరించిన అన్ని శాఖల అధికారులకు, కూటమి ప్రభుత్వ నేతలకు, వీరశైవసంక్షేమ సమాజం ప్రతినిధులకు, వడ్డెర్ల సంక్షేమ సంఘం పెద్దలకు, యావన్మంది ప్రజలకు గవి మఠం దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్, మేనేజర్ ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మంగళవారం సాయంత్రం గవి మఠం ప్రాంగణంలో జరిగిన వసంతోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ కె రాణి బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా ముగిసినందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్సవాలు సాఫీగా జరిగేందుకు అన్ని శాఖలను సమన్వయ పరిచి ప్రోత్సహించిన గుంటకల్ ఆర్డీవో శ్రీనివాస్, తాసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా, రెవెన్యూ సిబ్బందికి సహాయ కమిషనర్బ్ కృతజ్ఞతలు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యఘట్టమైన అడ్డ పల్లకి మహోత్సవం, మహారథోత్సవం, లంకా దహనం కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు కలగకుండా సహకరించిన గుంతకల్ డిఎస్పి శ్రీనివాస్, ఉరవకొండ అర్బన్, రూరల్ సిఐలు మహానంది, చిన్న గౌస్, ఎస్సై జనార్దన్ నాయుడు, మిగతా పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి విద్యుత్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తమ వంతు బాధ్యత వహించి విధులు నిర్వర్తించిన అగ్నిమాపక అధికారి భీమ లింగయ్య, విద్యుత్ ఏఈ గురుమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సవాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు ఎంతగానో కృషిచేసిన పంచాయితీ కార్యదర్శి గౌస్ సాహెబ్, పంచాయితీ సర్పంచ్ మీనుగ లలిత, పంచాయితీ పాలకవర్గం, ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బ్రహ్మోత్సవాల అంకురార్పణ నుంచి వాహనోత్సవం, అడ్డ పల్లకి, రథోత్సవం, లంక దహనం, ముగింపు ఉత్సవం వసంతోత్సవం వరకు అన్ని కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేసేందుకు అన్ని రకాల సహకారం అందించిన వీర శైవ సంక్షేమ సమాజం, వడ్డెర్ల సంక్షేమ సంఘం, యావన్మంది భక్తాదులు, పట్టణ పెద్దలు, ప్రజలకు రుణపడి ఉంటానని, గవి మఠం పీఠాధిపతులు, దేవదాయ ధర్మదాయ శాఖ తరపున ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు సహాయ కమిషనర్ కె రాణి తెలిపారు.

## వార్డుల అభివృద్దే ధ్యేయం..

### – మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణ పరిధిలోని నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్, కమిషనర్ సంగం శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం 27, 36వ వార్డులలో ఆయన పర్యటించారు. అంబేద్కర్ నగర్, బీటీ కాంపౌండ్, రైల్వే స్టేషన్ రోడ్, ముద్దిరెడ్డి పల్లి ప్రాంతంలో రోడ్లు, కాలువలు, శానిటేషన్, స్ట్రీట్ లైటింగ్, నీటి సమస్యల గురించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వార్డు కౌన్సులర్లు తెలిపిన మేరకు, సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. పాండురంగ నగర్ 2వ క్రాస్ వద్ద డ్రైనేజ్ లో ఉన్న సిల్ట్ వలన డ్రైనేజ్ వాటర్ నిలిచిపోవడం వలన ప్రజలు ఇబ్బంది పడుతుండటంతో వెంటనే ఆ డ్రైనేజ్ లోని సిల్ట్ ను తొలగించి కాలువ నీళ్ళు పోయే విధంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగేంద్రమ్మ, డిఈఈ మోహన్, టిడిపి నాయకులు హరీష్, నాగేంద్ర, సచివాలయం సిబ్బంది , వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి..




పుట్లూరు,మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఎన్నికల హామిలన్నీ వెంటనే పూర్తి చేయాలని సీపీఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు చెప్పిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పుట్లూరు మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పెద్దయ్య , జిల్లా సహాయ కార్యదర్శి పాలెం నారాయణ స్వామి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. .ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, పెద్దన్న, రమేష్,,ఓబుళపతి, బాలు,శివ, సురేంద్ర,బలరాముడు, వెంకట నారాయణ,దావీద్, దేవరాజు,చిన్నకొండయ్య, నారాయణ పాల్గొన్నారు.

## ఆదరణ సేవా హోమ్‌కు నిత్యవసర సరుకుల వితరణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరానికి చెందిన షిరిడి సాయి అన్నవితరణ ట్రస్ట్, అనంతపురం శాఖ వారు గత 11 సంవత్సరాలుగా ప్రతిరోజు సర్వజన ఆస్పత్రి వద్ద అనేకమంది అన్నార్తులకు ఆకలి బాధలు తీరుస్తూ సేవలను అందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో వృద్ధులు, నిరాశ్రయులైన మహిళలు, ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఉచిత వసతి భోజనం సేవలను అందిస్తూ ఆజాద్ నగర్ లో ఉన్న ఆదరణ సేవా హోమ్ కు రూ. 12,000 రూపాయలు విలువచేసి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ అన్న వితరణ కార్యక్రమం అనంతపురం శాఖ సభ్యులు చెక్క సుబ్రహ్మణ్యం మురారి సదాశివ గుప్తా , పరచూరి జగన్నాథ గుప్త లు అన్నదాన సేవ నిమిత్తం... ఆదరణ సేవా హోమ్ నిర్వాహకులు తాడిమర్రి లాల్ బాషా, ముంతాజ్ లకు అందజేశారు.

## నేడు వైఎస్ఆర్ సిపి యువత పోరు బాట ర్యాలీకి తరలి రండి

### – వైఎస్ఆర్ సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** విద్యార్థులకు పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు నేడు జిల్లా కేంద్రంలో పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో జరగబోవు యువత పోరు ర్యాలీకు జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుంచి విద్యార్థులు , వారి తల్లిదండ్రులు తరలివచ్చి విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులపై నిరుద్యోగులపై అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా యువజన, విద్యార్థి అడుగుల ద్వారా కూటమి ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా అనంతపురం జడ్పీ ఆఫీస్ వద్ద నుంచి ,కలెక్టర్ ఆఫీస్ వరకు ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ఈ ప్రభుత్వ లక్ష్యం

**-సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే.. కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత అని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం నియోజకవర్గంలోని పలువురికి ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ధర్మవరం పట్టణం, కొత్తపేటకు చెందిన షేక్ బాబా ఫక్రుద్దీన్ కి 42 వేలు 951, బ్రాహ్మణ వీధికి చెందిన మాదినేని వెంకట నాయుడుకి 36 వేల 666, శివానగర్ వీధికి చెందిన సాయి ప్రతాప్ నాయుడుకి 32 వేలు 500, తిక్కస్వామి నగర్ కి చెందిన ఉక్కిసల సింధుకి 1లక్షా 30 వేల 785, బత్తలపల్లి గ్రామానికి చెందిన షేక్ షాకీర్ బీకి 45వేలు మొత్తం 5మందికి 2లక్షల 87వేల 902 రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు. మరోవైపు 26,31,40వార్డులకు సంబంధించిన ప్రజలు శ్రీరామ్ ను కలిశారు. తమ కాలనీలలో ఉన్న సమస్యల గురించి శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు. చెత్త ప్రతి రోజు సేకరించక పోవడంతో ఎక్కడికక్కడ కాలనీల్లో పేరుకుపోయి కనిపిస్తోందని.. అలాగే కాలువలు కూడా శుభ్రం చేయడం లేదన్నారు. తాగునీటి సమస్య కూడా ఉందని శ్రీరామ్ కు వివరించారు. కాలువలపైన స్లాబులు, ఎల్. సి.కే.పురం నాగులకట్ట గొయ్యి తవ్వి వదిలేశారన్నారు. స్మశాన వాటిక కోసం నర్సరీ వెనుక వైపు ఉన్న స్థలం కేటాయించేలా చూడాలని కోరారు. వీటిపై పరిటాల శ్రీరామ్ స్పందిస్తూ.. కచ్చితంగా ఈ అంశాలను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోందని.. సచివాలయ సిబ్బంది దృష్టి సారించాలని సూచించారు. కాలనీ వాసులు తీసుకొచ్చిన సమస్యల్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో ఏపీ సీడ్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కమతం కాటమయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బీరే గోపాల్, పట్టణ అధ్యక్షులు సుధాకర్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీశైలం పురుషోత్తం గౌడ్, టిడిపి నాయకులు భీమినేని ప్రసాద్ నాయుడు, ఆయా వార్డుల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐకమత్యంతో సమస్యలను పరిష్కరించుకుందాం

**-ఏపీయూడబ్ల్యూజే డివిజన్ స్థాయి సమావేశంలో వక్తలు**
**-వెటరన్ పాత్రికేయులు భుజంగరావు కు ఘన సన్మానం**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరం ఐక్యంగా ఉంటూ తమ సమస్యల పరిష్కారం కోసం ముందుకు కదులుదామని ఏపీడబ్ల్యూజే డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జానపాటి మోహన్, జంపుల అజయ్ నాయుడులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పోతుకుంట రోడ్డు నందు గల ఎన్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏపీడబ్ల్యూజే రెవిన్యూ డివిజన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఏపీడబ్ల్యూజే జిల్లా విస్తృత సాయి సదస్సులు భారీ ఎత్తున విజయవంతం చేసినందుకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలోని కూటమి పార్టీలైన టిడిపి బిజెపి జనసేన పార్టీలు పాత్రికేయుల సమస్యల కోసం సానుకూలంగా స్పందిస్తూ ఉండడం ఆనందించదగ్గ విషయం అన్నారు. రిటైర్డ్ అయిన పాత్రికేయులకు పింఛన్ సౌకర్యంతో పాటు, ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్య, ప్రైవేట్ హాస్పిటల్ లో పాత్రికేయులకు ఉచిత వైద్య సౌకర్యాన్ని కల్పించేలా కమిటీ చూపాలని సీనియర్ పాత్రికేయులు భుజంగరావు,బావిషెట్టి, జీవి నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే ఏపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు జి.వి. నారాయణ, జిల్లా నాయకులు జి రాంప్రసాద్, మదనపు రామాంజనేయులు, రమేష్ నాయుడు, పూల మూర్తి ప్రసాద్, బిల్లే జయశంకర్, పామాల నాగేంద్ర, డివిజన్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, గోల్డ్ ప్రసాద్, వెంకట్ నాయుడు, దేవేందర్ రెడ్డి, మహాదేవ రెడ్డి, శ్రావణ్ కుమార్, వీర నారప్ప, మహానంద రెడ్డి , మురళి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర స్వామి రథం నిర్మాణానికి విరాళం అందజేత

**బుట్ట ఈశ్వరమ్మ వెంకటేశ్వర్లు దంపతులు**



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు నందు మహా పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి వారి నూతన రథోత్సవం, నూతన రథం నిర్మాణము కొరకు స్థానిక మండల కేంద్రం కూడేరు బుట్ట వారి కుటుంబ సభ్యులు బుట్టా ఈశ్వరమ్మ భర్త వెంకటేష్, దాతలు విరాళాలు నిర్వాహకులకు అందజేయడం జరిగినది, ఈ సందర్భంగా వారి కుమారులు కోడళ్ళు మాట్లాడుతూ 50వేల 116 రూపాయలు నూతన రథము నిర్వాహకులకు ఆలయ అర్చకుడు మహేష్ స్వామికి నగదు అందజేశారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు ప్రత్యేక పూజలు చేసి నిర్వాహకులతో కలిపి ఘనంగా సన్మానించారు, అలాగే జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ మెంబర్ వై అలివేలమ్మ, ఆమె భర్త వై లక్ష్మీనరసప్ప, 50వేల 116 నగదును విరాళముగా రథ నిర్వాహకులు కరణం నాగరాజు,ఆలయ అర్చకుడు మహేష్ స్వామికి అందజేశారు, ఈ సందర్భంగా నిర్వాహకులు విరాళాలు అందజేసిన దాతలను ప్రత్యేక పూజలు ఏర్పాటుచేసి శాలువా పూలహారాలతో అభినందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుట్ట చిట్టెమ్మ ధనంజయ, బుట్ట లక్ష్మి, నాగార్జున, నూతన రథం నిర్వాహకులు కరణం నాగరాజు ఆలయ అర్చకులు మహేష్ స్వామి పాల్గొన్నారు,

## ఇంటి పన్నులు, సర్వేలు పక్కాగా పూర్తి చేయాలి : ఎంపీడీవో



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లోనూ ఇంటి పన్నులు, సర్వేలు వంద శాతం పక్కగా వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులను ఎంపీడీవో దివాకర్ ఆదేశించారు. మంగళవారం రుద్రంపేట పంచాయతీలోని సచివాలయం 1 ను ఎంపీడీవో దివాకర్ తనకి నిర్వహించి కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి హిదయతుల్లాతో కలసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ వెబ్సైట్లో గ్రామ పంచాయతీలకు సం బంధించిన ఇంటి పన్నుల వివరాలు, పన్నేతరాలు, గ్రామపంచాయతీ ప్రొఫైల్ కు సంబం ధించిన అన్ని వివరాలు నమోదుపై సచివాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రంపేటలో ఇంటి పన్నులు పంచాయతీ సర్వేలు వంద శాతం పూర్తిచేయాలని వివరాలు నమోదులో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. సచివాలయ ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరై ఎవరి పనులు వారు నిర్వహించుకోవాలన్నారు. అనంతరం సచివాలయ ఉద్యోగుల హాజరు పట్టికను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఆనంద్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని విద్యార్థిని ఆత్మహత్య



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పాతఊరులో మంగళవారం సాయంత్రం విద్యార్థిని ఈడిగ పూజిత (15) ఆత్మహత్య చేసుకుంది. చేనేత పని చేసే ఈడిగ సురేష్ సుధారాణిలా కుమార్తె పాపిరెడ్డిపల్లి లోని కెజిబివి లో పదవ తరగతి చదువుతోంది. మంగళవారం ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చెసుకుంది. నేను చనిపోవడానికి ఎవరికి ఎటువంటి సంబంధం లేదు నాన్న అని వ్రాసి ఉన్న లెటర్ ను ఏఎస్సై మురళి స్వాధీనం చేసుకున్నారు. పూర్తి వివరాలు పోలీసులు దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## సికె నరసింహప్పకు ఘన నివాళులర్పించిన హరిదాస్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కొత్తపల్లి క్రాస్ సమీపంలో నివాసముంటున్న చింతా పీకే నరసింహప్ప (85) సోమవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న సోమందేపల్లి మండల తొగటవీర క్షత్రీయ సంఘం అధ్యక్షులు సిసి హరిదాస్ మంగళవారం నరసింహప్ప మృతదేహానికి నివాళులు అర్పించి, పూల మాలలు వేసి ఆ కుటుంబానికి ధైర్యమిచ్చారు. ఈ నివాళి కార్యక్రమంలో ఎంపిటిసి పూజారి ఈశ్వరయ్య, గట్టు మహేంద్ర, రంగన గోపాల్, లింగాలపల్లి సూర్యనారాయణ, బండి శివ, రాజేష్ ,అమర్నాథ్, పల్లా నరసింహులు, ఆకుల అనిల్, శ్రీనాథ్, పూజారి మనోహర్, పవన్ కుమార్, దాసరి గంగాధర్, చేనేత కులస్తులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసంలో సమస్త లోకం కోసం ప్రార్థన



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థన చేసారు మౌలానా, శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లిలోని జామీయా మసీదులో మంగళవారం ఉదయం నమాజ్ తరువాత ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా ఎంతో కఠినమైన ఉపవాస దీక్షలో నిత్యం అల్లాహ్ నామ స్మరణ చేయాలని, పరాయి స్త్రీలను మన అమ్మ,అక్కా చెల్లిలా చూడాలని, ఇతర మతస్థులను గౌరవించాలని, నిత్యం నిజమే చెప్పాలని, చీమకు కూడా హానీ చేయకుండా బ్రతకడమే ఇస్లాం అని మౌలానా అన్నారు. అనంతరం సమస్త లోకం బాగుండాలని, సోమందేపల్లి మండల ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయుర్ ఆరోగ్యాలతో ఉండాలని, రైతుల పంటలు బాగా పండి రైతన్న బాగుండాలని, చేనేత కార్మికుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కాలని, ప్రజలందరు సిరి సంపదలతో, నిండు నూరేళ్ల బాగుండాలని మౌలానా ప్రత్యేక ప్రార్థన చేశారు.

## యువత పోరును జయప్రదం చేయండి

**- వైసీపీ మండల కన్వీనర్ గజేంద్ర**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రతి గ్రామం నుండి విద్యార్థుల కోసం వైసిపి రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన యువత పోరును విజయవంతం చేయండి అంటూ వైసిపి మండల కన్వీనర్ గజేంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు కోసం జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పుట్టపర్తిలో బుధవారం తలపెట్టిన యువత పోరు కార్యక్రమం విజయవంతం చేయాలని మండల కన్వీనర్ గజేంద్ర తెలియజేశారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యావేత్తలు, విద్యార్థులు ప్రతి ఒక్కరు విద్యార్థుల భవిష్యత్తు కోసం నిర్ణయించిన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# పైడేటీ ఫ్యాక్టరీలో అక్రమ కలప



పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఫ్యాక్టరీలనూ మంగళవారం పొల్యూషన్ అధికారి ప్రసాద్ పర్యటించారు . పైడేటి ఫ్యాక్టరీలో తనిఖీలు నిర్వహించగా ఫ్యాక్టరీలో ఎటువంటి పనులు నిర్వహించటం లేదని తెలిపారు. అక్కడే అన్లోడ్ చేస్తున్న కలపను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. పరిగి మండలంలో అక్రమ కలప యదేచ్ఛగా కొనసాగుతుంది. అక్రమ కలప తరలిస్తున్న పట్టించుకోనే నాథుడు కరువయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి సంబంధిత అధికారులు అక్రమంగా చెట్లను నరికి సొమ్ము చేసుకొనే వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# టిసి వరుణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు



శింగనమల,మేజర్ న్యూస్ : జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు,ఆహుడా చైర్మన్ టిసి వరుణ్ కు జనసేన పార్టీ శింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేసు,యువ నాయకులు తోటరామమోహన్ లు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఫ్లవర్ బొకే అందించి పుట్టినరోజు శుభాకాంక్షలని తెలియజేశారు.టిసి వరుణ్ స్వార్థం లేని రాజకీయ నాయకుడని ఆయన రాబోయే రోజుల్లో మరిన్ని పదవులను అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వారు తెలియజేశారు.

# ఓపెన్ ఇంటర్ పరీక్ష ఫీజులపై చర్యలు తీసుకోండి



పుట్టపర్తి రూరల్, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లాలో ఓపెన్ ఇంటర్ ఫీజుల కోఆర్డినేటర్లు అధికంగా వసూలు చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు డిఈఓ కు ఫిర్యాదు చేశారు. మంగళవారం కొత్తచెరువు డీఈఓ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గణేష్ ఆధ్వర్యంలో డీఈఓ ఆఫీస్ సూపరిండెంట్‌కి వినతి పత్రం అందజేశారు. అనంతరం పరీక్షల కన్వీనర్ తో ఈ విషయంపై చర్చించారు. ఓపెన్ ఇంటర్ లో కో ఆర్డినేటర్ లు చేస్తున్న ఫీజుల దోపిడీ నీ అరికట్టాలని, హిందూపురం లో ఒపెన్ ఇంటర్ పరీక్షల కేంద్రాలలో మాస్కాపింగ్ , పై పత్రికలలో వార్తలు వచ్చాయని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పత్రికల్లో వచ్చిన దానిపై విచారణ జరిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులను ఆదుకోవాలి

## – బిజెపి రాష్ట్ర అగ్రికల్చర్ రీచార్జ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :ముదిగుబ్బ పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణం కారణంగా అత్యంత విలువైన భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవాలని కదిరి పర్యటనకు వచ్చిన విద్య ఐటీ శాఖ మంత్రి లోకేష్ కు పుట్టపర్తి లోని విమానాశ్రయంలో వినతిపత్రం అందజేసిన ట్లు బిజెపి రాష్ట్ర అగ్రికల్చర్ రీచార్జ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్ తెలిపారు. 342 నెంబర్ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పట్టణ శివారులో కోట్లాది రూపాయిలు విలువచేసే భూములను రైతులు కోల్పోవడం జరిగిందని, ప్రభుత్వం ప్రకటించిన పరిహారం వలన తీవ్రంగా నష్టపోతున్నారని, విలువైన భూములు కోల్పోతున్న రైతులకు తగు న్యాయం కల్పించాలని వినతి పత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు.

# ప్రెస్‌క్లబ్‌కు ఫర్నిచర్ వితరణ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కు తోటి పాత్రికేయుడు షేక్ మహబూబ్ బాషా వంతుగా మంగళవారం ఫర్నిచర్ ను అందించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గోపీనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుంచపు శ్రీనివాసులు, ఏపీయూడబ్ల్యూజే మండల అధ్యక్షులు షేక్ షాజహాన్ భాష కు అతను ఫర్నిచర్ అందించారు. ఈ సందర్భంగా దాత మహబూబాషాకు ప్రెస్ క్లబ్, ఏపీయూడ బ్ల్యూజే కార్యవర్గం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మోమిన్ ఫయాజ్, భుజంగ రావు,చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మన్న, రంగప్ప, మల్లికార్జున రెడ్డి, ఆంజనేయులు, ఇమ్రాన్, కత్తి ఆనంద్ ,మురళి, ప్రసాద్, మా ఫిరోజ్,బి ఆర్ కె మహబూబ్ బాషా, పచ్చర్ల ఆంజనేయ నాయుడు, తోయరాజ్ శంకర, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కంది పంట కోత ప్రయోగం

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కంది పంట కోత ప్రయోగం నిర్వహించినట్లు వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. మండలంలోని పుల్లగూరవాండ్లపల్లి, వంకమద్ది గ్రామంలో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద (దిగుబడి ఆధారిత భీమా ) కంది పంట కోత ప్రయోగం రైతులు గంగయ్య, కృష్ణారెడ్డి పొలంలో చేయడం జరిగింది. పంట నూర్పిడి తర్వాత దిగుబడి అంచనా వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షణ అధికారిగా జిల్లా సిపిఓ కార్యాలయం నుండి శ్రీనివాసులు నాయక్ ఉప గణాంక అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇదివరకే మొత్తం 28 పంట కోత ప్రయోగాలు పూర్తి చేయగా సరాసరి దిగుబడి అంచనా ఎకరాకు 1.20 క్వింటా ళ్లు రావడం జరిగింది. ఇది సాధారణ దిగుబడి (2.5 క్వింటాళ్లు )తో పోల్చుకుంటే ఈ సంవత్సరం 50శాతం దిగుబడి తగ్గింది. పంటకోత ప్రయోగం ద్వారా నిర్ధారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల



వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పంట దిగుబడి తగ్గడానికి కారణాలు పూత దశలో తుఫాను కారణంగా చీడపీడలు ఎక్కువై ముఖ్యంగా పూత పురుగు అయినటువంటి మారుకా మచ్చల పురుగు, ఆకు చుట్టు పురుగు, కాయ తొలుచు పురుగు మొదలగునవి ఆశించడం వల్ల దిగుబడి గణనీయంగా తగ్గిందని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సహాయ గణాంక అధికారి గంగాధర్, వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష, ఏ.ఐ.సి ఇన్సూరెన్స్ అధికారులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ చట్టానికి చేసిన సవరణలు వెనుక తీసుకోవాలి

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : డిజిటల్ పర్సనల్ డేటా ప్రొడక్షన్ చట్టం ద్వారా ఆర్టిఐ చట్టానికి చేసిన సవరణలు వెనక్కి తీసుకోవాలని ఆ సంస్థ సత్య జిల్లా అధ్యక్షుడు లింగ మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్ లు డిమాండ్ చేశారు. ప్రస్తుతం డిపి చట్టం మేరకు 44(3) ద్వారా ఆర్టిఐ చట్టంలోని సెక్షన్ 8(1, జె) చేసిన సవరణల ద్వారా అన్ని రకాలైన వ్యక్తిగత సమాచారాన్ని సమాచార హక్కు పరిధి నుండి మినహాయించాలని చూస్తోందని తెలిపారు. ఇంతకు మునుపు గతంలో వ్యక్తిగత సమాచారాన్ని ఏదైనా ప్రజా కార్యకలాపాలకు లేదా ప్రజా ప్రయోజనాలకు సంబంధం లేకుండా ఉంటే తిరస్కరించబడుతుందని, వ్యక్తిగత గోప్యత హక్కు కారణం లేకుండా బంధం కలిగిన సందర్భాల్లో మాత్రమే సమాచారం మినహాయింపు అన్న చట్టంలోని నిబంధ నను ఈ తొలగిస్తుందన్నారు. ప్రభుత్వాలను జవాబుదారీగా ఉంచడానికి పౌరులకు ఉన్న ఒకే ఒక్క చట్టం




సమాచార హక్కు చట్టం అన్నారు. అందుకే సవరణలు వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ అయాజ్, జయరామిరెడ్డి, విజయ్, రవికుమార్, బాలమణి, శివ తదితరులు పాల్గొన్నారు.

# శింగనమల మండల అభివృద్ధికి అందరు కృషి చేయండి...

## – ఎంపీపీ యోగేశ్వరి,ఎంపీడీఓ భాస్కర్ – ముగిసిన శింగనమల మండల సర్వసభ్య సమావేశం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో శింగనమల మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ యోగేశ్వరి,ఎంపీడీఓ భాస్కర్, తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య,ఎస్సై విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ నరసింహులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వేసవి కాలంలో ఎటువంటి తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలని తెలిపారు.శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రతి పంచాయతీ కూడా తాగునీటి సమస్య పరిష్కారం కోసం నిధులు కూడా మంజూరు చేశారని తెలియజేశారు.మండలంలోని 19 పంచాయితీల అభివృద్ధినే ధ్యేయంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు పనిచేయాలని తెలియజేశారు. మండలంలోని నాగులగుడ్డం తండా అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు. మండల అభివృద్ధి కోసం మంజూరైన నిధులు వెనక్కి




వెళ్ళకుండా ప్రజాప్రతినిధులు చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఓ అన్వేష్ కుమార్, ఏపీఓ శ్రీదేవి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు,డాక్టర్ శంకర్ నాయక్ ,ఈఓఆర్డీ వెంకటలక్ష్మి,ఎంపీటీసీలు రఘునాథ్ రెడ్డి,సర్పంచులు దేగల లలితమ్మ,పెరవలి రాజు,ఈస్ట్ నరసాపురం గోపాల్ రెడ్డి,కోఆప్షన్ సభ్యులు మర్తాడు ఆలీ భాషా మరియు పలు శాఖల అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి కళ్యాణ మండపం ఆవరణం లో మంగళవారం తిరుపతికి చెందిన రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ , మండల జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మండల వ్యాప్తంగా గ్రామాల నుంచి వివిధ రోగాలతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులు 230 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వ్యాధి తీవ్రతమైన 33 మంది వివిధ రోగా లతో బాధ పడుతున్న వారినిగుర్తించి తిరుపతి రమాదేవి ఆసుపత్రికి రేపర్ చేసి వారిని తిరుపతి తరలించారు. వారికి ప్రత్యేక చికిత్సలు చేయించిన అనంతరం ఉచితంగా ఆపరేషన్లు చేయించి వారికి ఉచితంగా రవాణా సౌకర్యంతో పాటు పూర్తిగా కోలుకున్నంత వరకు రమాదేవి ఆసుపత్రి సిబ్బంది పర్యవేక్షణలో వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. ఈ వైద్య శిబిరానికి ప్రముఖ వైద్యులు వెంకట రమణ, ఎముకల వ్యాధి నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి హాజరైన రోగులకు మాజీ జెడ్పీటిసి పొట్టా పురుషోత్తం రెడ్డి భోజన సదుపాయాలు చేపట్టారు. ఈ కార్య క్రమంలో మండల జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు నరసింహులు, వెంకటరమణ, ఆదినారాయణ, మండల ప్రముఖ వైద్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ, .రమాదేవి తిరుపతి ఆసుపత్రి సిబ్బంది భార్గవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ను కలిసిన ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి



బుక్కపట్నం మేజర్ న్యూస్ : కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాలను అందించడానికి విచ్చేసిన ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను పుట్టపర్తి విమానాశ్రయంలో, మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి పోలేపల్లి ప్రశాంత్ కుమార్. వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిన కూటమి ప్రభుత్వానికి, ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆర్యవైశ్యులకు అన్ని విధాల సహాయ సహకారాలను, అందజేయాలని, అదేవిధంగా నామినేటెడ్ పోస్టులలో ఆర్యవైశ్యులకు న్యాయం జరిగేలా చూడాలని,ఈ సందర్భంగా ఒక మెమొరండం అందించడం జరిగిందని తెలియజేశారు.

# భూసేకరణ పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయాలి

## – కలెక్టర్ టిఎస్. చేతన్

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణకు సంబంధించి అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్హెచ్ 342 , ఎన్హెచ్ 716 జి,జాతీయ రహదారులు, వివిధ భూ సేకరణకు సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి సేకరించిన భూమి లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆయా మండలాల్లో జరిగిన పురోగతి, పెండింగ్ పనులపై ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెన్నరాయుని పల్లి ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్ సమస్య పరిష్కరించాలన్నారు. రహదారి కూడళ్లలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గోరంట్ల మండలంలో అధిక వోల్టేజ్ విద్యుత్ లైన్లు మార్పులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బుక్కపట్నం మండలం సిద్ధారంపురం గ్రామ పంచాయతీ భవనం, బుక్కపట్నం గ్రామ గోశాల సమస్య,పుట్టపర్తి పెదబల్లి, బుదిలి భూ సేకరణకు సంబంధించిన అంశాలపై అడిగి తెలుసుకున్నారు. శెట్టిపల్లి గ్రామం టవర్ 22 టవర్ల షిఫ్టింగ్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



# మే నెలలో చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

## – ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు

ధర్మవరం మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో మే నెల రెండవ వారం నిర్వహించబోయే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమాలను నిర్వహణ ఏర్పాట్లను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ అడ్హక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్ ఆలయ అర్చకులు, సిబ్బంది హరీష్ బాబుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారి పేరిటన అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. బ్రహ్మోత్సవాలకు, పౌర్ణమి గరుడ సేవలకు, ఇతరత్రా హిందువుల ముఖ్యమైన పండుగలకు ఉపయోగించే రథము, ఉత్సవ విగ్రహాలు, ఊరేగింపుకు వినియోగించే విగ్రహాలు తదితర వాటిని వారు పరిశీలించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు సంతృప్తికరంగా జరుగుతున్నట్లు వారు ప్రకటించారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరుగుటకు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు తమ వంతుగా కూడా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని తెలిపారు. బ్రహ్మోత్సవ వేడుకల ఏర్పాట్లను మరింత వేగవంతంగా పనిచేసేందుకు కృషి చేయాలని చైర్మన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, సాకే ఓబులేసు, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, తలారి వరప్రసాద్, కొత్తపాలెం హరి, అంగజాల రాజు, జూటూర్ వెంకటేష్, బిల్లే శ్రీనివాసులు, అర్చకులు, భక్తాదులు పాల్గొన్నారు.



# వైసిపి యువత పోరును విజయవంతం చేయండి

## – మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన యువత పోరును విజయవంతం చేయాలని నగర మేయర్ మహమ్మద్ వసీం పిలుపునిచ్చారు.తన క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆయన "వైసిపి యువత పోరు" పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ% కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. అందుకే ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 12న జరిగే యువత పోరును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శేఖర్ బాబు,నరసింహులు, అనిల్ కుమార్ రెడ్డి,వెంకటరమణ, వైసీపీ నాయకులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# "యువత పోరు" పోస్టర్లు ఆవిష్కరణ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా బుధవారం జరగబోయే యువత పోరు కార్యక్రమం పోస్టర్లను మంగళవారం స్థానిక కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త దీపికమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల పక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తూ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల తో కలిసి పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు మనోజ్ జూలియట్ (మింటు), విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు కదిరీష్, పార్టీ జిల్లా కార్యదర్శులు, కౌన్సిలర్లు, మండల కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# ఎర్రటి ఎండలో విద్యార్థులతో మట్టి పనులు

## – చూసి చూడనట్లు హెచ్ఎం తీరు



గాండ్లపెంట, మేజర్ న్యూస్: విద్యార్థులు పాఠశాలకు వెళ్లి చదువుతో పాటు ఆటపాటలను కూడా సమయం కేటాయిస్తూ విద్యార్థుల మానసిక ఉల్లాసం చెందే విధంగా ప్రభుత్వం విద్య కు పెద్దపీట వేసి కోట్ల రూపాయలు విద్యార్థుల విద్యకు క్రీడలకు వెచ్చిస్తుంటే అందుకు భిన్నంగా మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చేత మట్టి పని చేయించారు. ఓవైపు ఎండలు ఎక్కువగా వస్తున్నాయి.. మంగళవారం ఇవేమీ పట్టించుకోకుండానే ఉపాధ్యాయులు ఎర్రటి ఎండలో విద్యార్థుల చేత మట్టిని మోయించడం జరిగింది. విద్యార్థులు ఆడుతు పాడుతు పనిచేసే విధంగా క్రీడా మైదానం పరిశుభ్రత మట్టిని చదును చేయడం వంటి పనులను యదేచ్చగా వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థుల చేత చేపిస్తున్న అది చూసి చూడనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్ధారెడ్డి వ్యవహరిస్తున్న తీరు అర్ధరహితంగా ఉందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. చదువుకోడానికి విద్యార్థులు స్కూల్ కి వస్తే.. అందుకు భిన్నంగా విద్యార్థుల తో ఇక్కడ మట్టి పనులు చేయించడం తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతు న్నాయి. ఈ విధంగా ఉపాధ్యాయులు తమ పిల్లలయితే ఈ విధంగా పనులు చేపించేవారు? అని స్థానిక ప్రజలు నివ్వెరపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇటువంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా విద్యార్థులకు విద్యకు, క్రీడలకు పెద్ద పేట వేయాలని, ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటున్నారని ప్రభుత్వ ఉపాధ్యాయులు వారి పిల్లలు కార్పొరేట్ పాఠశాలలో చదువు మీద దృష్టి పెట్టడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ అక్కడి విద్యార్థులు యోగ క్షేమాల విషయంలో కూడా బాధ్యతగా వ్యవహరించాలని, ఈ సందర్భంగా పలువురు పుర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# హంద్రీనీవా 36సి ప్యాకేజీ పనులు చేపట్టండి

## – అసెంబ్లీలో ప్రభుత్వ విప్ కాలవ



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం మండల పరిధిలో ని ఆవులదట్ల ఉపకాలువ (హంద్రీనీవా లో అంతర్భాగమైన 36సి) ప్యాకేజీ పనులు వెంటనే చేపట్టాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో మంగళవారం ఆయన మాట్లాడుతూ... హంద్రీనీవా పనుల కోసం 2021 జూన్ ఏడో తేదీన ప్రభుత్వం జారీ చేసిన 29వ నెంబర్ ఉత్తర్వుల మేరకు రూ.6124 కోట్లకు పాలనా ఆమోదం ఇచ్చిందన్నారు. ఆ నిధులు అందుబాటులో ఉన్నందున తిరిగి పాలన, ఆర్థిక ఆమోదంతో పనిలేకుండా 36 సి ప్యాకేజీనీ అందులోనే కలుపుకొని పనులు వేగంగా జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ మంత్రికి విన్నవించారు. ఆవులదట్ల ఉపకాలువ పరిధిలో 10వేల ఎకరాలకు అదనంగా సాగునీరు అందించాల్సి ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేమకల్లు పర్యటనలో ఇచ్చిన స్పష్టమైన హామీ మేరకు అధికారులు 36 సి ప్యాకేజీ పనులకు రూ. 267 కోట్లతో తాజా ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. పనులు మరింత ఆలస్యం కాకుండా వెంటనే ప్రారంభించటానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# విద్యార్థులకు అనుగుణంగా పాఠశాల సమయానికి ఆర్టిసి బస్సులను నడపాలి

**- ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు**

**రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** బస్సు సౌకర్యం కల్పించాలని బొమ్మణ హల్ బండూరు విద్యార్థులు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు రాయదుర్గం నియోజకవర్గం ఆర్టీసీ డిఎం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఏఐవైఎఫ్ తాలుక అధ్యక్షులు కుమార్ మాట్లాడుతూ బొమ్మణహళ్ మండలంలోని బండూరు విద్యార్థులు ఉద్దేహళ్ ప్రభుత్వ హైస్కూల్ కు ఉన్నత చదువులు కోసం వెళ్లవలసిన పరిస్థితి రోజు నడుచుకుంటూ రావడం వెళ్లడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ నిన్నటి రోజున రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టి నిరసన కూడా తెలియజేయడం జరిగింది. విద్యార్థుల భవిష్యత్తును వారి చదువులను దృష్టిలో పెట్టుకుని వెంటనే ఆ గ్రామానికి విద్యార్థి బడిబస్సును నడపాలని కోరుతున్నామని, అదేవిధంగ గ్రామాల మధ్య ఉన్న పంచాయతీరాజ్ రోడ్డు గుంతకల్లుకు రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నిరసిస్తూ సోమవారం విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. బండూరులో ఐదో తరగతి వరకు మాత్రమే ఉంది. ఉన్నత పాఠశాలకు



వెళ్లాలంటే ఉద్దేహళ్ వరకు 3 కి. మీ. నడుచుకుంటూ వెళ్లాలి, సాయంత్రం చీకటి పడితే గుంతులు, కంపచెట్లతో నిండిన రోడ్డులో విద్యా ర్థులు నానా అవస్థలు పడు తున్నారు. గత వైకాపా ప్రభుత్వం రూ. 2.5 కోట్లతో తారురోడ్డు వేయడానికి టెండర్లు పిలిచి మట్టి వేసి ఐదేళ్లు సరిబెట్టుకున్నట్లు తెలిపారు. వెంటనే తారురోడ్డు వేసి ఉద్దేహాశ్ బండూరు మీదుగా ఉరవకొండ, దర్గా హెన్నూరు, గోవిందవాడ గ్రామాలకు ఆర్టీసీ బస్సు నడపాలని విద్యార్థుల సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించి వారి సమస్యను తక్షణమే తీర్చాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ కు వెళ్లి చదువుకోవాలంటే మాకు రోడ్డు కావాలని రోడ్డెక్కిన విద్యార్థులు

**రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు బంగీ శివ విలేకరుల సమావేశంలో మాట్లాడుతు బొమ్మణహాల్ మండలం బండూరు నుంచి ఉదేహాల్ గ్రామానికి వెళ్లి విద్యాభ్యాసించాలంటే 3.5 కిలోమీటర్లు అక్కడ నడుచుకో పోవడానికి కూడా చాలా అధ్వానంగా ఉన్నటువంటి పరిస్థితి కనబడుతోంది. దీనిపైన గ్రామంలో ఉన్నటువంటి విద్యార్థులు సోమవారం రోజున స్కూలుకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో మేము స్కూలుకు వెళ్లాలంటే రోడ్డు వేయాలని రోడ్డు ఎక్కినటువంటి పరిస్థితి కనబడుతోంది. తక్షణమే ఆ గ్రామ సంబంధించినటువంటి రోడ్డు పనులను చేపట్టాలని భారతీ విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నమన్నారు. బండూరు నుంచి ఉదేహాల్ స్కూలుకు రోజు 45 మంది వరకు విద్యార్థులు నడుచుకుంటూ వెళ్తున్నారు. గుంతలు పడిన మట్టి రోడ్డు గుండా వెళ్లి రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో విద్యార్థులు పలకలపై మాకు రోడ్డు వేయాలని స్కూలుకు వెళ్లడానికి బస్సు నడపాలని రాసుకుని రోడ్డుపై బైఠాయించి ఆందోళనను తెలియపరిచారు. తక్షణమే ఏదైతే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి ఆ గ్రామానికి రోడ్డు వేయించి అదేవిధంగా ఆ గ్రామం



నుండి ఉదేహాల్ గ్రామానికి చదువుకోవడానికి వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించాలని భారతీయ విద్యార్థి ఫెడరేషన్ ఏఎస్ఐ గా డిమాండ్ చేస్తున్నము. అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ అధికారులు విద్యార్థులకు అనుగుణంగా రోడ్డు వెయ్యని పక్షాన దశలవారీగా ఉద్యమాలు చేయడానికి శ్రీకారం చూడతం తక్షణమే ఆర్టీసీ సదుపాయం విద్యార్థులకు కల్పించేలా డిపో మేనేజర్ కూడ ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, విష్ణు, ఇర్ఫాన్, సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్

# ఆశయాలను కొనసాగిద్దాం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ 9వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించాలని కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు మెరకు మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగినది. ఆయన చిత్రపటానికి పూల హారం వేసి ఘనంగా నివాళులు అర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం కింద తెలంగాణ సాయుధ పోరాటం, శ్రీకాకుళం గిరిజనుల ఉద్యమం నక్సలబరీ సాయుధ రైతాంగ ఉద్యమం గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమం ఈ ఉద్యమాలు యువతను మేధావులను ఎంతో మందిని ఆకర్షించినది. ఈ ఉద్యమాల ఫలితంగానే దేశంలో భూస్వామ్య భావజాలానికి వెట్టి చాకిరి వ్యవస్థకు సామాజిక వివక్షకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు రావడం సమసమాజ స్థాపనకు సోషలిస్ట్ భావాజాలం ద్వారానే సాధ్యమైతుందని అనేకమంది వ్యక్తులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పిస్తూ పోరాడుతున్నారు. ముఖ్యంగా దేశంలో మోడీ- అమిత్ షాల ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ మతోన్మాద ఫాసిస్టు విధానాలతో అన్ని వర్గాల ప్రజలపై దాడులకు పూనుకుంటున్నారు. ప్రజల ఐక్యతను లౌకికవాదాన్ని రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారు కుల మతా ప్రాంతాల, జాతుల మధ్య ఘర్షణలు సృష్టిస్తూ ఫాసిస్టు రాజ్యాంగాన్ని తీసుకురావడానికి




మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. దేశ సంపదను ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు అప్పగించడానికి సిద్ధమైనది. మూడు వ్యవసాయ చట్టాలు తీసుకురావటం ద్వారా వ్యవసాయ రంగాన్ని, నాలుగు లేబర్ కోడ్ ల ద్వారా పారిశ్రామిక రంగాన్ని కార్మిక రంగాన్ని దెబ్బతీయడం జరుగుతున్నది. రాష్ట్రం లో చంద్రబాబు కూటమి ప్రభుత్వం మోడీ బాటలో ప్రయాణిస్తున్నది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను, సూపర్ సిక్స్ ను అమలు పరచకుండా ప్రజలను మోసం చేస్తున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో ప్రజల సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి అప్పుడే కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ కు మనం ఇచ్చే నిజమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, రామాంజనేయులు, ప్రగతిశీల మహిళా సంఘం నియోజవర్గం కార్యదర్శి ఆశాబి, పట్టణ కార్యదర్శి మాబూనీ, ఐ ఎఫ్ టి యు పట్టణ అధ్యక్షులు హనుమంతు కమిటీ సభ్యులు రామ్ దాస్, నారాయణ, భాష, గోపి, జానయ్య తదితరులు పాల్గొనడం జరిగినది.

# పోరాట బాట పోస్టర్లను ఆవిష్కరించిన వైసీపీ నాయకులు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు అనంతపురంలో నేడు జరిగే యూత్ పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు రైతులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పార్టీలు బ్రహ్మానంద రెడ్డి, మారంపల్లి మారన్న, ఆలూరు చిక్కన్న, జడ్పిటిసి పద్మావతి, కలేకుర్తి ఉషారాణి, గరుడ చెడు రాజగోపాల్ రెడ్డి, గెనిగేరా నాగిరెడ్డి, ఆర్కే బద్రీనాథ్, జి శర్మాస్, సైకిల్ శర్మాస్, మెంబర్ చిక్కన్న పులిచెర్ల సర్పంచ్ రవి,



నాగరాజు, రచ్చ మర్రినాగరాజు, మారంపల్లి చంద్ర, మర్రిగౌడ ఉడేగోళం వేమన్న, సొల్లాపురం భాస్కర్ రెడ్డి, హనకనహాళ్ రామంజి, కనేకల్ సుధాకర్, ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి, యువత అధ్యక్షులు బ్రహ్మసముద్రం తేజ, బ్రహ్మసముద్రం కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 12న యువత పోరు జయప్రదం చేయాలని పిలుపు



**రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం నుంచి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు యువత పోరు కార్యక్రమానికి రాయదుర్గం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున హాజరు కావాలని రాయదుర్గం నియోజక వర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం ప్రెసిడెంట్ బి. రవీంద్రారెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ కూసాలు కదిలే రీతిలో ఫీజు పోరును జయప్రదం చేయాలని విద్యార్థులకు యువతకు పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల్ని చెల్లించకుండా, విద్యార్థులను చదువుకు దూరం చేయాలని చూస్తున్న కూటమి ప్రభుత్వం తక్షణమే కపట నాటకాలు కట్ట పెట్టాలని ఆయన హెచ్చరించారు. లేదంటే విద్యార్థులు తిరగబడడం ద్వారా తలెత్తే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 12వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఫీజు పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు.

## రాష్ట్ర రైతు సెక్రెటరీని సన్మానించిన వైసీపీ నాయకులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం జక్కులవాడికి గ్రామం వైఎస్ ఆర్సిపి కుటుంబ సభ్యులు రాష్ట్ర రైతు విభాగ సెక్రెటరీ ఎన్నికైనటువంటి గరుడ చెడు ఆలేరు రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హనుమత్ రెడ్డి, ఎంపిటిసి వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచ్ గిరి అప్ప రెడ్డి, మాజీ సర్పంచ్ రామకృష్ణ, ఎల్ భీమిరెడ్డి, ఎం భోగి రెడ్డి, టైలర్ వెంకటేశులు, అనిల్ కుమార్ రెడ్డి, గోవిందరెడ్డి, మండల కన్వీనర్ పార్టీ బ్రహ్మానంద రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడ నిత్యవసర సరుకులు అందజేత



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్ నిర్మలమురళి పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకుల అందించారు. ట్రస్ట్ సభ్యులు సౌదామణి వారి మనవడు తనవ్ పుట్టిన సందర్భంగా మంగళవారం శివారులోని అమీన కుటుంబానికి 32 రకాల నిత్యవసర వస్తువులు అలాగే నగదు ఒక వెయ్యి రూపాయలు వారి సహకారంతో చేశారు. తనవ్ కు ట్రస్ట్ తరపున శుభాకాంక్షలు తెలియజేశామన్నారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. సాధారణంగా ఆర్థిక ఇబ్బందులు అనారోగ్యం, దుబారా ఖర్చులు, వ్యసనం, అప్పులు వీటి వల్ల కుటుంబాల్లో ఇబ్బందులు వస్తూ ఉంటాయి. ఈ కుటుంబంలో ఈమెకు ఆరోగ్యం బాగా లేకపోవడం వల్ల మన నిత్యసురభి చారిటబుల్ ట్రస్టును పుట్టినిల్లు ఆశ్రమంను ఆశ్రయించారు. వారి ఇబ్బందులను గమనించిన ట్రస్ట్ చైర్పర్సన్ నిర్మలమురళి సహాయం చేస్తూ అవసరంలో ఉన్న వారికి సహాయం చేయమని కోరారు. ఈ కార్యక్రమంలో వేద, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌కు ఏఐఎస్ఎఫ్ వినతి

**- సత్య సాయి జిల్లాకు యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి**

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేషం మహేంద్ర చంద్రశేఖర్ రెడ్డి**



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేషం మహేంద్ర, చంద్రశేఖర్ రెడ్డి లు మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో కనీసం ప్రభుత్వ జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాల లేకపోయడం దౌర్భాగ్యం అని చెప్పుకోవచ్చు.జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్నా బుక్కపట్నం మండల కేంద్రంలో ఉన్న డిగ్రీ కళాశాలకు నిధులు మంజూరు కాక ఏళ్ల తరబడి నిర్మాణానికే పరిమితం అయింది. అదేవింగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ వసతి గృహాలకు సొంత భవనాలు లేక చాలి చాలని అద్దె భవనాల్లో ఉంటూ కనీస మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు.కావున కరువు జిల్లా విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని సొంత భవనాలు నిర్మించాలి. అదేవిదంగా శంకుస్థాపన కే పరిమితమైన మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టి త్వరగా పూర్తీ చేయాలి అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్ రెడ్డి, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహిళా దినోత్సవం



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని కమ్యూనిస్టు కాలనీలో సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ గుంతకల్లు నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర మాట్లాడుతూ... పురుషులతో సమానంగా ఓటు హక్కు, ప్రభుత్వ పదవుల హక్కులు కల్పించాలని పోరాటాల ఫలితమే నేడు మహిళలకు ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. నేటికీ సమాజంలో మహిళల హక్కులు హరిస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య నాయకులు సబిరాబి, హుస్సేన్ భీ, మస్తానమ్మ, కాశింబి, రసూల్ బి, సీపీఐ నాయకులు ఓంకార్, బాలయ్య, ఇమాం, చంద్ర, నూర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# 14న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి..

**- చిరు పవన్ అభిమాన సంఘం అధ్యక్షులు వెంకటేష్ గుప్తా**



మడకశిర మేజర్ న్యూస్:రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు..మార్చి14వ తేదీన పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రతి ఒక్కరు చేయి చేయి కలుపుతూ మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జనసైనికులు వీర మహిళలు అభిమానులు రెట్టింపు ఉత్సాహంతో పెద్ద సంఖ్యలో తరలివచ్చి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ఈ మహాసభను మీ వంతు కృషితో విజయవంతం చేయాలని సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం చిరు పవన్ అభిమాన సంఘం అధ్యక్షులు , జనసేన పార్టీ నాయకులు వెంకటేష్ గుప్తా విలేకరుల సమావేశంలో తెలియపరుస్తూ నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీనివాసులు మృతి పట్ల మేయర్ వసీం సంతాపం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర పాలక సంస్థ బిల్ కలెక్టర్ శ్రీనివాసులు మృతి పట్ల మేయర్ .మహమ్మద్ వసీం సంతాపం వ్యక్తం చేశారు.నగర పాలక సంస్థ బిల్ కలెక్టర్ శ్రీనివాసులు మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మేయర్ .మహమ్మద్ వసీం కార్పొరేటర్,వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ తో కలసి వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబీకులను పరామర్శించారు. అధైర్యపడొద్దని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

# ఆసుపత్రిలో గుర్తు తెలియని వృద్ధుడు మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గుర్తుతెలియని వృద్ధుడు మంగళవారం ఉదయం మృతి చెందాడు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని సందర్శకుల వసతి కేంద్రంలో ఉంటూ జీవనం సాగించే అతను మంగళవారం ఉదయం అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు విషయాన్ని వైద్యులకు తెలియజేశారు. దీంతో పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని మార్చురీ గదిలో భద్రపరిచారు. తగిన ఆధారాలతో వస్తే మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందని వైద్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# హంద్రీనీవా లైనింగ్ పనులు నిలుపుదల చేయాలి

**- అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి రాయుడు**



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలో శివరావు ఫంక్షన్ హాల్ లో మంగళవారం రైతు సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి రాయుడు పాల్గొన్నారు, ఈ సందర్భంగా రాయుడు ఈ సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ్నా హంద్రీనావా పైప్ లైన్ పనులను వెంటనే నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ్నహంద్రీనీవా కాలువను సమాంతర కాలువ చేసి వెడల్పు చేయాలి హంద్రీనీవా నుండి రైతాంగాన్ని పట్టించుకోవడానికి వ్యవసాయానికి నీరు విడుదల చేయాలి ఇవాళ ప్రభుత్వం టెండర్లు పాడి లక్షల కోట్ల రూపాయలకు టెండర్లు పడి కాల్వ లైనింగ్ వేయడానికి ప్రయత్నం చేస్తోంది కాలువ లైనింగ్ వేయడం వల్ల చెరువులకు నీరు తీసుకోవడానికి అనుకూలంగా ఉండదు అదేవిధంగా లైనింగ్ చేస్తే రైతుల పొలాల్లో ఉన్నటువంటి బోర్లు సమృద్ధిగా నీరు లేకుండా పోతుంది తద్వారా రైతులు వ్యవసాయం చేసుకోవడానికి అనుకూలంగా ఉండదు కాబట్టి ప్రభుత్వం వీటన్నిటినీ పరిశీలించి రైతులకు నష్టం కలగకుండా ఉండాలంటే రైతులు సమృద్ధిగా పంటలు పండించాలంటే వెంటనే లై నింగ్ పనులను ఆపాలని ఈ సదస్సు ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జలసాధన సమితి ఆధ్వర్యంలో హెచ్ ఎల్ సి ఆఫీస్ ముందు వందలాది మందితో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సదస్సు తీర్మానిస్తున్నటువంటి ఈ లైనింగ్ పడడానికి వెంటనే ఆపాలని నినాదం చాలా అవసరమైందని చెప్పి మాట్లాడరు .ఈ కార్యక్రమంలో రాజేష్ , సంజప్ప, ఈశ్వరయ్య, సుబ్బరాయుడు, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖలో "కార్మిక సంఘం" గుర్తింపు ఉత్తర్వులు జారీ

**- ఏపీ ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బాబా సాహెబ్ హర్షం**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఐ ఎన్ టి యు సి అనుబంధంగా ఉన్న ఏపీ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ను గుర్తించాల్సిందిగా రాష్ట్ర ఆరోగ్య సంచాలకులు డా. కే. పద్మావతి జారీ చేసిన ఉత్తర్వులపై జిల్లా అధ్యక్షుడు షేక్ బాబాసాహెబ్ హర్షం వ్యక్తం చేసారు. ఆరోగ్య శాఖలో కార్మిక సంఘం గుర్తింపుపై ఏడాది కాలంగా నెలకొన్న స్తబ్ధత వీడి ఎట్టకేలకు స్పష్టత వచ్చిందన్నారు. వివరాల్లోకి వెళితే వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ రంగంలోని కార్మిక శాఖ కాబట్టి శాఖలోని కార్మిక సంఘాలు మాత్రమే పనిచేస్తాయి. ఉద్యోగ కార్మిక సంఘాలు సమస్యల పరిష్కారం కోసం కార్మిక చట్టాల మేరకు గుర్తింపు ఎన్నికలు నిర్వహిస్తే మెజారిటీ సంఘానికి గుర్తింపు హెూదా లభిస్తుంది, అలా 2002 సం.లో ప్రభుత్వ కార్మిక శాఖ ఎన్నికలు నిర్వహిస్తే అందు 6 ట్రేడ్ యూనియన్ లు పోటీ లో నిలువగా, తల్లి - బిడ్డా గుర్తుతో, ఏపీ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీ ఓట్లను సాధించి గుర్తింపు సంఘంగా అవతరించి నేటికిని కొనసాగుచున్నది. ప్రతి 2 ఏళ్లకు ఒకసారి సంస్థాగతంగా సంఘం ఎన్నికలు నిర్వహించుకుని రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించుకునే క్రమంలో... గత ఏడాదిలో సంఘ ఎన్నిక అనంతరం ఆస్కార్ రావు అధ్యక్షుడిగా అహరోను ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కాబడినందున, రాష్ట్ర కార్యవర్గంను సమస్యల పరిష్కారం కోసం గుర్తిస్తూ వారితోనే చర్చలు జరపమని రాష్ట్రంలోని అన్ని వైద్య ఆరోగ్య విభాగాలకు 24 జూన్ 2024 తేదీన రాష్ట్ర ఆరోగ్య సంచాలకులు డా.పద్మావతి ఉత్తర్వులు జారీ చేసారు.ఐతే సదరు ఉత్తర్వులు సరికాదు అని గుర్తింపు లేని ఒక వైరి సంఘం పెట్టిన అభ్యంతర లేఖపై.. ప్రభుత్వానికి వివరణ కోరుతూ 12 జులై 2024 తేదీన లేఖ వ్రాసి, వివరణ వచ్చేదాకా గుర్తింపును తాత్కాలికంగా పక్కకు (అబేయన్స్ లో) పెడుతూ 12 జులై 2024 తేదీన ఉత్తర్వులు జారీ చేసారు.కాగా, నిబంధనల ప్రకారం శాఖ ఉద్యోగులచే ఎన్నికైన సంఘంను గుర్తించకుండా పక్కకు పెట్టడం సరైన చర్యకాదని, కార్మిక చట్టాలు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పునరుద్ధరించాలని సంఘం ప్రభుత్వానికి అప్పీలు చేసుకోగా, రాష్ట్ర కమిషనర్ ఆఫ్ లేబర్ ప్రభుత్వం వారు కార్మిక చట్టాల వెలుగులో పరిశీలించి సంఘాన్ని గుర్తించమని ఆదేశాలు ఇవ్వడంతో, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సంఘం పై ఉన్న అబేయన్స్ ను రద్దుపరచి, గతంలోని గుర్తింపును కొనసాగిస్తూ తాజాగా ఉత్తర్వులను జారీ చేసారు. ఇందుకు తమ సంఘం హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఇకపై పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ గుర్తింపు సంఘంగా తన బాధ్యతను నెరవేరుస్తుందని జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని త్వరలో వైద్య ఆరోగ్య ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా , జోన్ వైద్య ఆరోగ్య శాఖాధికారులను కలిసి సమస్యలను నివేదిస్తామన్నారు. ఒక పక్క అనేక వత్తిళ్లు ఎదుర్కొంటూ మరోపక్క ఎప్పటికప్పుడు శాఖాపరంగా సమస్యలను అధికారులకు రిప్రెజెంట్ చేస్తూ సమస్యల సాధనకు కృషి చేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు ఆస్కార్ రావు, ప్రధాన కార్యదర్శి అహరోన్ లకు ధన్యవాదాలు బాబాసాహెబ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# అంగన్‌వాడి భవనాలు పూర్తిచేసి పోస్టులను భర్తీ చేయండి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** గతంలో అర్ధాంతరంగా ఆగిపోయిన అంగన్వాడి భవన నిర్మాణ పనులకు వెంటనే పూర్తి చేసి, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి కోరారు.మంగళవారం ఆమెన్ అసెంబ్లీలో పుట్టపర్తి నియోజకవర్గం లో ఖాళీగా ఉన్న అంగన్వాడి పోస్ట్ లను భర్తీ చేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభ సమావేశాల సందర్భంగా మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో పుట్టపర్తి నియోజకవర్గ అంగన్వాడి సమస్యలపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారు. నియోజకవర్గంలో సుమారు 451 అంగన్వాడి సెంటర్లు ఉన్నాయని ఇందులో 250 భవనాలు ప్రైవేట్ అధ్యభవనాల్లో ఉన్నాయని గుర్తు చేశారు .వీటికి ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి వాటి నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ద్వారా సంబంధిత మంత్రిని ఎమ్మెల్యే కోరారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన వాటిలో 30 అంగన్వాడీ భవనాలకు నిధులు లేక అర్ధాంతరంగా ఆగిపోయాయని వాటికి నిధులు మంజూరు చేసి వాటి నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు. నియోజకవర్గంలో 116 అంగన్వాడి సూపర్వైజర్ పోస్టులు ఉండగా వాటిలో55 మాత్రమే పనిచేస్తున్నారని మిగతా పోస్టులు ఖాళీగా ఉన్నాయని , దీంతో చిన్నపిల్లలకు సక్రమంగా పౌష్టికాహారం అందుకుండా పోతుందని గుర్తు చేశారు. అంగన్వాడి పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల ఉన్న సిబ్బందికి పని ఒత్తిడి ఎక్కువగా ఉందని దీంతో అంగన్వాడి సెంటర్ల పర్యవేక్షణ సక్రమంగా జరగడంలేదని ఎమ్మెల్యే ప్రస్తావించారు. ప్రభుత్వం స్పందించి సకాలంలో అంగన్వాడి సెంటర్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పుట్టపర్తి నియోజకవర్గంలో రెండు ప్రాజెక్టులు ఉన్నాయని అందులో పుట్టపర్తి ,ఓ డి చెరువు ప్రాజెక్టుగా కొనసాగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని అంగన్వాడీ సెంటర్లలో చిన్న పిల్లలకు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని తగినంతమంది సిబ్బందిని ప్రభుత్వం ద్వారా నియమించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా సంబంధిత శాఖ మంత్రిని కోరారు. ఎమ్మెల్యే ప్రశ్నకు సమాధానం ఇస్తూ అంగన్వాడి సెంటర్లలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం ద్వారా భర్తీ చేస్తామని అన్ని అంగన్వాడి సెంటర్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సంబంధిత మంత్రి గుమ్మడి సంధ్యారాణి హామీ ఇచ్చారు.

## నిర్బంధ పాఠశాల సముదాయాలు వద్దు

### – ఏపీటీఎఫ్ ఉపా ధ్యాయ సంఘం



నల్లమాడ, మేజర్ న్యూస్: పాఠశాల సముదాయాలు పేరుతో ఉపా ధ్యాయులు అత్యవసరమైనప్పుడు సెలవు వాడు కోకుండా నిర్బంధించడం సరియైన చర్య కాదని ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం నాయకులు బడా హరి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు అనారోగ్య కారణాల వల్ల ,అత్యవసర పరిస్థితుల్లో నూ ఉపాధ్యాయుల తమ సెలవును వినియోగించుకుంటారు. సెలవు ల్లో కూడా మెడికల్ లీవ్ పెట్టుకోమనడం భావ్యం కాదన్నారు. అవసరం లేనిది ఎవరు తమ సెలవును వినియోగించుకోరని పాఠశాల సముదా యాలు కూడా తొమ్మిది నుంచి నాలుగు గంటల వరకు మాత్రమే నిర్వహించాలని తెలిపారు శనివారం పాఠశాల సముదాయం నిర్వహించడం వల్ల సుదూర ప్రాం తాల నుంచి సొంత గ్రామాలకు వెళ్లి ఉపాధ్యాయులకు తీవ్రమైన ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయసంఘం త్వరలో వీటి పైన కార్యచరణ నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## పాఠశాల సముదాయ సమావేశాలు వాయిదా వేయాలి





### – ఏపీటీఎఫ్ డిమాండ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : మార్చి 12వ తేదీ బుధవారం నాడు పాఠశాల విద్యాశాఖ వారు పాఠశాల సముదాయ సమావేశాలను నిర్వహించాలని ఆగమేఘాల మీద ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఒకవైపు 10వ తరగతి విద్యార్థుల గ్రాండ్ టెస్ట్ పరీక్షల నిర్వహణ, సన్నద్ధత మరోవైపు పాఠశాల వార్షికోత్సవ ఉత్సవాలు పదవ తరగతి వీడ్కోలు సమావేశాలు ఇంటర్మీడియట్, ఓపెన్ స్కూల్ పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీలు రంజాన్ మాసపు ప్రార్థనలు ఇలా ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ తీరికలేకుండా గడుపుతున్న తరుణంలో ప్రభుత్వ ఆ విద్యాశాఖ అధికారులు ఇప్పటికిప్పుడు అర్ధాంతరంగా ఏలాంటి నిర్దేశాలు విధివిధానాలు పంపకుండానే పాఠశాల సముదాయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడం సబబు కాదని ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు రాయల వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ ఓ పత్రిక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



గార్లదిన్నె మేజర్ న్యూస్: 2003సంవత్సరం నుండి పదవ తరగతి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాజీ ఎంపీటీసీ, మాజీ విద్యా కమిటీ ఛైర్మన్, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు గట్టు రామక్రిష్ణా రెడ్డి ప్రతి ఏడాదీ స్కూల్ ఫస్ట్ వచ్చిన వారికి స్వాతంత్ర్య దినోత్సవం రోజున నగదుతో పాటూ బహుమతులు అందజేస్తూ నూతన విద్యార్థులకు ప్రోత్సాహాన్ని ఇచ్చేవారు.. ఆ ప్రోత్సాహాన్ని అలాగే కొనసాగిస్తూ ఇప్పుడు ఆయన కుమారులు గట్టు నిరంజన్ రెడ్డి గట్టు గోవర్ధన రెడ్డి (శింగనమల నియోజకవర్గ వైస్సార్సీపీ సోషల్ మీడియా కన్వీనర్) (గట్టు బ్రదర్స్) సహకారంతో విద్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గట్టు రామక్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు పదో తరగతి ఓ తొలిమెట్టులాంటిందని, వారి బంగారు భవిష్యత్కు దశ, దిశను నిర్దేశించేది పదో తరగతి. పదిలో మంచి ప్రతిభ కనబర్చితే విద్యార్థుల భవిష్యత్ బంగారు బాట పడుతొందఅన్నారు. అనంతరం 2025 బ్యాచ్ పదవ తరగతి లో చదువుతున్న 84 మంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలకు జామెంట్రీ బాక్సులు ఎగ్జామ్ ప్యాడు ను అందజేశారు. అలాగే హైస్కూల్ ఉపాధ్యాయ బృందం వారు అభినందనలతో గట్టు రామక్రిష్ణా రెడ్డి కి ఆత్మీయ సన్మాన జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం సుంకన్న టీచర్లు రమేష్ రెడ్డి, రామాంజనేయులు, బలరాముడు, వెంకటరాముడు, విజయకుమార్, ఆదెమ్మ, గ్రేస్, సునంద, సుజాత, శాంతమ్మ పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సహాయం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని చిన్న జలాలపురం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన మల్లె పోగుల చిన్న ఎర్రన్న, లక్ష్మక్కల కుమారుడు నాగార్జున వివాహంనకు వైయస్సార్ సీపీ నాయకుడు నాగులగుడ్డం దాసరి వెంకట రమణ 10వేల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి వెంకట రమణ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం సంతోషకరమని తెలియజేశారు.

# ఇంటి వద్దకే రేషన్ ఇవ్వాలి : సిపిఐ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండల వ్యాప్తంగా రేషన్ ఇంటి వద్దకే ఇవ్వాలని సిపిఐ నాయకులు మంగళవారం మండల తహసీల్దార్ అనంత చారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ ఓడిసి మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ఎండియు వాహనాలకు నెల నెల బిల్లులు ప్రభుత్వం నుంచి చెల్లింపు చేస్తున్నారని.. కానీ వాహనాలు మాత్రం ఎక్కడా కూడా తిరిగి లేదు. కార్డుదారులు సక్రమంగా రేషన్ షాప్ లో బియ్యం లభించక రెండు మూడు నెలల నుంచి బియ్యం తీసుకొనటువంటి లబ్ధిదారులు కూడా ఉన్నారు. ఎండియు వాహన యజమానులు వాహనాల ద్వారా ఏమాత్రం కూడా బియ్యం కార్డుదారులకు ఇవ్వకుండా బిల్లులు డ్రా చేసుకుంటున్నారు. రేషన్ షాపుల్లోకి వెళితే డీలర్లు బఫర్ సమస్య ఉందని బియ్యం సరఫరా తక్కువ వస్తుంద ని కార్డుదారులకు బియ్యం అయిపో యని వెనక్కి పంపిస్తున్నారని కొన్నిచోట్ల బియ్యమే కార్డుదారులకు అందట్లేదని ఇటీవలే జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లు అధికారులు సమావేశపరిచి బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలని వాహనాలు తిరగకపోతే బిల్లులు నిలిపివేయాలని అధికారులకు ఆదేశించిన క్షేత్రస్థాయిలో సివిల్ సప్లై అధికారులు ఏమాత్రం కూడా పట్టించుకోవట్లేదు అని కావున ప్రతి కార్డు దారునికి బియ్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చలపతి, సిపిఐ మండల నాయకులు, పూల శ్రీనివాసులు,రత్న బాయ్, రవి, వెంకట రమణ, గంగులప్ప, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నేత జగన్ ఇంటి ముందు యువత పోరు చేయాలి

### – టిడిపి కార్యాలయం వద్ద తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో యువత పోరు అంటూ వైసిపి నాయకులు విద్య దీవెన వసతి దీవెన సకాలంలో చెల్లించని జగన్ ఇప్పుడు నిరసనకు పిలుపునివ్వడం హాస్యాస్పదం గా ఉంది. ఎందుకంటే పేద విద్యార్థులకు చదువులు ఉద్యోగాలు రాజశేఖర్ రెడ్డి పెట్టిన బిక్ష అని మాట్లాడుతున్న ఈ వైసీపీ దొంగలు అర్థం ప్రజలు బిచ్చగాళ్లు అనేనా ?ప్రజలను బిచ్చగాళ్ళతో పోలుస్తున్న వైసిపి నాయకులు అసలు నాయకులుగా కొనసాగే అర్హత లేదు గతంలో ఫీజు రియంబర్స్మెంట్ ని విద్యా దీవెననగా మార్చి కొత్తగా సృష్టించినట్టు సిగ్గు లేకుండా జగన్ రెడ్డి ప్రచారం చేయడం సిగ్గుచేటు అదేవిధంగా గతంలో విద్యార్థుల తరఫున పూర్తి ఫీజులు నేరుగా కళాశాల యాజమాన్యాలకే ప్రభుత్వం అందజేసేది కానీ జగన్ రెడ్డి మాత్రం ప్రచార ఆర్భాటంతో విద్యాదీవెన అంటూ విద్యార్థుల్ని వారి తల్లిదండ్రులని మోసం చేశాడు ఆ ఇచ్చేది కూడా పోనీ సకాలంలో ఇచ్చాడా అంటే ఎప్పుడు ఖాతాలో ఎప్పుడు వేశాడో తెలియదు ఇలా చేయడం వలన కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల్ని వేధించాయి కొన్నిచోట్ల హాల్ టికెట్లు నిలిపివేసి పరీక్షలు రానివ్వకుండా విద్యార్థులను ఇబ్బందికి గురిచేశాయి దిగిపోయే ముందు కూడా బటన్ నొక్కి డ్రామా ఆడాడు కానీ బకాయిలకుప్ప పెట్టి పోయాడు 2014–2019 టీడీపీ పాలనలో 16లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తే జగన్ రెడ్డి పాన్ లో కేవలం 9 లక్షల మందికి అది కూడా విడుదలవారీగా ఇచ్చి దాదాపు 7 లక్షల మంది విద్యార్థులకు మోసం చేసింది జగన్ రెడ్డి ప్రభుత్వం కాదా గత ఐదేళ్లకు ఏడాదికి నాలుగు విడతలు ఎగ్గొట్టి కేవలం ఫీజులకే 4271 కోట్ల బకాయిలు పెట్టిన నువ్వు కాదా అసలు జగన్ రెడ్డి ఇప్పటికే కూటమి ప్రభుత్వం పేద విద్యార్థుల ఉన్నత చదువులు చదవాలని మంచి ఆలోచనతో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా దాదాపు 788 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసిన ఘనత కూటమి ప్రభుత్వనిది వివిధ కళాశాలలో నిలిచిపోయిన 10 లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకున్న ఘనత మంత్రి నారా లోకేష్ బాబు ది. ఫీజులు బకాయిల పేరుతో విద్యార్థులకు ఇబ్బందులు పెడితే కళాశాలలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఇలా విద్యార్థులకు అండగా నిలిచిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు. రైతుపోరు అన్నారు అట్టర్ ప్లాప్ అయ్యింది.అయినా సిగ్గులేని రాజకీయం చేస్తూ జగన్ రెడ్డికి ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని చూస్తే సైకోకి మనశ్శాంతి లేదు ప్రజల చేత పేడ నీళ్లు మొహం మీద కొట్టించుకునే దాకా పార్టీ అధినేతకు బుద్ధి రాదు ఇలాంటి వైఎస్ఆర్సీపీ బూటకపు పోరులను ప్రజలను నమ్మే ప్రసక్తి లేదు కచ్చితంగా రానున్న రోజుల్లో ప్రతి పేద విద్యార్థికి ఉన్నత చదువు చదివేంతవరకు అండగా నిలిచే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని వైసిపి నాయకులకు హెచ్చరిస్తున్నాం. లిఈ లికార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీనరసింహ,టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గుత్తా ధనుంజయ నాయుడు , టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరశురాం ,టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శివకుమార్ సాదిక్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన మున్సిపల్ కార్మికుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలి

### – కమిషనర్ కు జిల్లాఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వినతి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తూ మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇవ్వాలని ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ కార్మికులకు రెండు సంవత్సరాలు గా చనిపోయినప్పటికీ వారి స్థానంలో కుటుంబ సభ్యులకి కారుణ్య నియామకం చేయకపోవడం వలన ఎం కులాయప్ప ( లేట్) సతీమణి ఎం రామాంజనమ్మ కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి కుటుంబాలు అనేకం ఉన్నాయని, పలుమార్లు అధికారులకు అర్జీలు ఇచ్చినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. వెంటనే కారుణ్య నియామకాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను వారు కోరారు. క్లాప్ ఆటోస్ సంబంధించి పెండింగ్లో ఉన్న నాలుగు నెలల జీతాలు కూడా వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని కోరారు. అడిషనల్ కార్మికులకు సంబంధించి ఫిబ్రవరి నెల వేతనాల సంబంధించి 11 మంది డ్రైవర్స్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని కమిషనర్ ను కోరారు. ఈ సమస్యలపై కమిషనర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సి తిరుపాల్ ,జిల్లా అధ్యక్షులు ఎం అజయ్ బాబు, ఉపాధ్యక్షులు కె.ఆర్ సురేష్ బాబు, ట్రెజరర్ ఎం ఓబులేసు, నాయకులు లింగమయ్య రామంజి,ఎం కుమార్ పాల్గొన్నారు.



## ప్రజలకు నష్టం లేకుండా సిసి రోడ్డు నిర్మాణ పనులు

### - ఎంపీడీవో దివాకర్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయతీ సచివాలయం 3 పరిధిలోని ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా సిసి రోడ్డును ఏర్పాటు చేస్తామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివాకర్, మండల పిఆర్ జేఈ, శేషయ్య, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి హితయతుల్లా, మండల మాజీ కన్వీనర్ జయకృష్ణ తెలిపారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు మంగళవారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయతీ సచివాలయం 3 పరిధిలో ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్డు పనులను వారు పరిశీలించి సీసీ రోడ్డు ఏర్పాటు చేసే రాస్తాలో కొంతమంది ప్రజల నివాసాలు ఉండడంతో ఆ నివాసాల ప్రజలతో అధికారులు సీసీ రోడ్డు ఏర్పాటు చేసే చోట మీ నివాసాలు ఉన్నాయని మీకు ఎటువంటి నష్టం కలిగించకుండా మీకు మరొక చోట స్థలం చూపించి అక్కడ మీకు ప్రభుత్వ ఇల్లు మంజూరు చేయించి నివాసంలో కల్పిస్తామని వారితో మాట్లాడి ప్రజలకు అనుగుణంగానే సీసీ రోడ్డును ఏర్పాటు చేస్తామని అక్కడ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి పవన్ కుమార్, స్థానిక టిడిపి నాయకులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## 13న కవయిత్రి మొల్లమాంబ జయంతి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కవయిత్రి మొల్లమాంబ జయంతిని ఈనెల 13న జిల్లా కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో ఉదయం 10:30 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, కుల సంఘాల నాయకులు, ప్రజలు తరలిరావాలని ఆమె కోరారు.ల

## భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడండి

### - మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప



మడకశిర, మేజర్ న్యూస్ : రైతులు అధికారులతో భూసార పరీక్షలు నిర్వ హించి అనంతరం ఫలి తాలు ఆధారంగా ఎరువు లను వాడాలని రైతులకు మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప సూచించారు.స్థానిక మండల పరిధిలోని ఆర్ అనంతపురం గ్రామంలో మంగళవారం భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకంపై ఆయన రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడడం ద్వారా పెట్టుబడి తగ్గుతుందని, అదేవిధంగా నేల ఆరోగ్య కరంగా ఉంటుందని ఆయన తెలిపారు . అనంతరం ఆయన రైతులతో కలిసి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది పవన్, శిల్ప, రవి, రైతులు పాల్గొన్నారు.

## ఉద్దేహాళ్ నుండి బందూరుకు రోడ్డు నిర్మాణం చేపట్టాలి

### - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ డిమాండ్



రాయదుర్గం, మేజర్ న్యూస్: బొమ్మనహాళ్ మండలంలోని ఉద్దేహాళ్ గ్రామం నుండి బందూరు వరకు 3.5 కి.మీ రోడ్డును నిర్మించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ అన్నారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. బందూరు గ్రామం నుండి ఉద్దేహాళ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలకు నడిచి వెళ్లి సుమారు 45 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. అయితే రోడ్డు మార్గం సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తూ సోమవారం రోడ్డుపై నిరసన వ్యక్తం చేయడం తెలిసిందే అన్నారు. గుంతలు పడిన మట్టి రోడ్డులో నడచుకుంటూ రావాలన్నా, సైకిల్ పై రావాలన్నా అష్టకష్టాలు పడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కావున ప్రజా ప్రతినిధులు స్పందించి విద్యార్థులు పడుతున్న కష్టాన్ని గమనించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, విష్ణు, ఇర్ఫాన్, సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు కనీస వేతనం కోసం ధర్నా చేయడం సబబు కాదు

### - మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : అంగన్వాడీలు తమ కనీస వేతనం కోసం రోడ్డులో ధర్నా చేపట్టడం సబబు కాదని అంగన్వాడీలను అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వం ఆలోచన ఉందని ఐతే కుదురుకోవడానికి సమయం పడుతుందనే విషయాన్ని అంగన్వాడి లు ఆలోచించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, కురువ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరిమళ, అంగన్వాడీ ప్రధాన కార్యదర్శి వెంకటలక్ష్మిలు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కనీస వేతనం కోసం అంగన్వాడి లు ధర్నా చేస్తే గత ప్రభుత్వం కనీసం మద్దతు ఇవ్వకుండా అంగన్వాడీ కేంద్రాలను పగల కొట్టి సచివాలయం ఉద్యోగులచే విధులు నిర్వహించేందుకు పూనుకోవడం మర్చిపోయారని పేర్కొన్నారు. అప్పుడు మద్దతు ఇచ్చింది తెలుగుదేశం పార్టీ నాయకులు కాదా అని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ హాయాంలో రూ.4,500ల నుండి రూ.10,500ల వరకు జీతం పెంచింది. మును ముందు కూడా అంగన్వాడీలు భవిష్యత్ కి ఎలాంటి ఇబ్బందీ లేకుండా అందరికీ న్యాయం చేసే ఒకే ఒక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అంజలి, నాగేంద్రమ్మ, నసీరా బాను, నాగమణి, సతీష్ రహమత్ బీ, షేక్ రేష్మా భాను, నాయకురాలు అరుణా జ్యోతి టీడీపీ నాయకులు షఫీ, బాబా ఫకృద్దీన్, బీజేపీ నాయకులు రవితేజ, అరుణా పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి : సిఐటియు

### - కమిషనర్ కు వినతి పత్రం అందజేత



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపాలిటీ నందు స్కూల్ స్వీపర్స్ గా పని చేస్తున్న కంటెంట్ డేన్స్ ఆయాలకు గత తొమ్మిది నెలల నుండి జీతాలు రాలేదని, బకాయి ఉన్న జీతాలు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ కు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ విఆర్ రాము, స్కూల్ స్వీపర్స్ రాష్ట్ర అధ్యక్షులు సరోజమ్మ మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి ఈ పనిని నమ్ముకొని హిందూపురంలో 20 మంది స్వీపర్స్ మొదటగా నెలకు 40 రూపాయల జీతం నుండి ఇన్ని సంవత్సరాలు పనిచేస్తే ఇప్పటికి జీతం రూ.4000లు ఇస్తున్నారని ఈ జీతం కూడా నెల నెల వచ్చిన సందర్భాలు లేవని పేర్కొన్నారు. 2016 లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా దినసరి 900 ఇవ్వాలని తీర్పు ఇచ్చినప్పటికీ ఎన్ని ప్రభుత్వాలు మారినా కార్మికులకు న్యాయం చేయలేదు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికులకు దినసరికి 900 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుషాన్ బి, వన్నూరమ్మ, గంగ రత్న సమీరా, సదిదా, జయహే రా ఆసియా, జిబిన్ తాజ్, ఫరీదా అరుణమ్మ, హసీనా, అమ్మాజీలమ్మ, అంజనమ్మ, నూర్జహియా, కమల్ తాజ్, మెహర మిస్స మునిరత్న, సమీరా తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ సిటీ బాధిత రైతులను ఆదుకోవాలి

### - మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి





అమడగూరు, మేజర్ న్యూస్: అమడగూరు మండలం లో సైన్స్ సిటీ పేరు తో ఏపీఐఐసీ ద్వారా ప్రభుత్వం గతంలో రైతుల వద్ద నుంచి దాదాపు 1000 ఎకరాల పైన భూసేకరణ చేపట్టి, రైతులకు పరిహారం అందిస్తామని చెప్పి కొంత మంది రైతులకు మాత్రమే అరకొరగా పరిహారం అందించే చేతులు దులుపుకోవడం జరిగింది. అయితే రైతులకు ఎలాంటి పరిహారం అందించకుండా అందించినట్లు చూపించి రైతుల భూములను (సైన్స్ సిటీ) పరిశ్రమల పేరుతో ఏపీఐఐసీ సమస్త పేరు రెవెన్యూ రికార్డుల్లో ఉండడం రైతులను మోసం చేసినట్లేనని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. రైతులు కొన్ని ఏళ్లుగా పంటల సాగు చేసుకుంటూ జీవనం సాగించే వారిని దాంతో రైతు కుటుంబాలు తమ కుటుంబాలను పోషించుకునే వారన్నారు. అయితే సైన్ సిటీ పేరుతో భూములు సేకరించి పరిహారం అందిస్తామని చెప్పిన ఏపీఐఐసి సమస్త రైతులకు ఎలాంటి పరిహారం అందించకుండానే పేద రైతులు భూములు లాక్కొని రికార్డులలో కూడా అర్హులైన రైతుల భూముల ను రికార్డులు తొలగించి ఏపీఐఐసీ పేరుతో ఆన్లైన్లో ఉండడం ఎంతో బాధాకరమన్నారు. రైతులు తమ భూములు వివిధ బ్యాంకులలో రుణాలు పొంది ప్రతి ఏటా పంట రుణాలు రెన్యువల్ చేసుకుని పంట నష్టపరిహారం, పంటల బీమా పొంది రైతులు తమ కుటుంబాలను పోషించుకునే వారన్నారు. అయితే రైతుల భూములను గత ఆరు నెల క్రితం ఏపీఐఐసీ సమస్త పేరుతో రైతులు భూములు ఉండడంతో బాధిత రైతులు వివిధ బ్యాంకులలో తీసుకున్న రుణాలను పంట రుణాలు రెన్యువల్ చేయలేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటి కైనా జిల్లా కలెక్టర్ స్పందించి సైన్ సిటీ బాధిత రైతులను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రైతు ఆత్మహత్యపై తహసిల్దార్ విచారణ



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని బొంతలపల్లి గ్రామ పంచాయతీ పూలకుంట పల్లి కి చెందిన రైతు చంద్రశేఖర్ 15 రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం రైతు ఆత్మహత్యపై తాసిల్దార్ శోభా సువర్ణమ్మ, మండల వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్, ఆర్ ఐ నాగేశ్వరరావు గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను విచారించారు. రైతు చంద్రశేఖర్ ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. కుటుంబానికి సంబంధించిన అప్పులు, ఆస్తులు, అప్పులు చేయడానికి గల కారణాలు పంటల సాగు తదితర వాటిపై మృతిని భార్య అశ్విని ద్వారా అడిగి తెలుసుకోవడం జరిగింది. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు.





## పలువురు మంత్రులను కలిసిన టిడిపినేత దేగల కృష్ణమూర్తి

శింగనమల,మేజర్ న్యూస్ : పలువురు మంత్రులను మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలు విన్నవించినట్లు టిడిపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి,రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి తెలియజేశారు.రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్,ఎక్స్ఛేంజ్ మైనింగ్ శాఖామంత్రి కొల్లు రవీంద్ర, వెనుకబడిన సచివాలయాల శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి అసెంబ్లీ వారిశాఖల కార్యాలయాలో కలిసినట్లు తెలియజేశారు. సచివాలయంలోని వారి శాఖల కార్యాలయాలలో పంచాయతీరాజ్ ఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్షులు వై వి బి రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో 2017 -2018 సంవత్సరంనకు సంబంధించి ఎస్ డి ఎఫ్ 30 శాతం పెండింగ్ నిధులు కేటాయించాలని, కేంద్రం 70 శాతం నిధులు చేసిందని తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వం 30 శాతం ఎస్ డి ఎఫ్ నిధులు కేటాయించకుండా పెండింగులో పెట్టిందన కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు వినతి పత్రం అందించారు.

## టైలరింగ్ లో మహిళలకు ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

### - బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రమణ్యం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం బిసి, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, కాపు కులాల మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రమణ్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుండి 50 సంవత్సరాల లోపు వయసు కలిగిన మహిళలు ఈనెల ఎనిమిది నుండి 22వ తేదీ వరకు గ్రామ సచివాలయాలు, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల సర్టిఫికెట్ తీసుకొని పిల్లలని తెలిపారు. టైలరింగ్ శిక్షణలో మహిళలకు 75% హాజరు శాతం ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ద్వారా తీసుకొని కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సంబంధిత కులాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఈడి తెలిపారు.

## వాహనాల తనిఖీ చేసిన ఎస్ఐ




తనకల్లు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం ఎస్సై గోపి వాహనాల తనిఖీ చేపట్టారు. సందర్భంగా అని వాహన దారులతో ఎస్సై సమావేశం అక్కడే నిర్వహించారు. ఈనెల ఒకటి నుంచి నూతన మోటార్ వెహికల్ చట్టం పై అవగాహన కల్పించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ వాహన రికార్డులు లైసెన్స్ తప్పక కలిగి ఉండా లని సూచించారు. రూ.1000 వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. రెండోసారి పట్టుబడితే వాహనం సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె రఘునాథరెడ్డిని విమర్శించేస్థాయి నీకు లేదు..

### - ఓసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బుర్ర జయవర్ధన్ రెడ్డి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి ని విమర్శించే ముందు ఒకసారి ఆయన చరిత్రను తెలుసుకొని మాట్లాడాలని ముదిగుబ్బ యం.పి.పి. ఆదినారాయణ యాదవ్ కి ఓ.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బుర్ర జయవర్ధన్రెడ్డి హితవు పలికారు. రఘునాథరెడ్డి గురించి అసత్య ఆరోపణలు చేసేముందు ఆయన చరిత్ర ఎలాంటిదో ఆయన పేద ప్రజలకు, పేద వర్గాలకు ఆయన చేసిన సేవలు ఎలాంటివో తెలుసుకోవాలని ఆయనకు సూచించారు. ఎన్నో వేలమందికి తన విద్యాసంస్థల ద్వారా ఉచితంగా విద్యను అందించి, పేద విద్యార్థులకు ఫీజులో రాయితీ కల్పించి వారి ఉన్నత స్థితికి పల్లెరఘునాథరెడ్డి ఎంతో కృషిచేసారన్నారు. కుల మతాలకు అతీతంగా అందరినీ ఆదుకొనే ఒక మంచి నాయకుడు రఘునాథరెడ్డి అని అన్నారు. పి.వి.కె.కె. విద్యాసంస్థలు జిల్లాలో చాలా ఉన్నాయని ఒకసారి అసత్య ఆరోపణలు చేసిన ఆదినారాయణ యాదవ్ ఆ విద్యాసంస్థను సందర్శించి అక్కడ ఉన్నటువంటి కళాశాల సిబ్బందిని కానీ అక్కడ చదువుచున్న విద్యార్థులను అడిగితే పల్లెరఘునాథరెడ్డి ఎలాంటివారో నీకు చెప్పుతారన్నారు. అనవసరంగా విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించడం నీకు తగదని ఆయన హెచ్చరించారు. తన జీవితంలో ఎలాంటి అవినీతి మరక మచ్చలేని నాయకుడు పల్లెరఘునాథరెడ్డి అని ఆయనపై లేనిపోని ఆరోపణలు ఖండిస్తున్నామన్నారు. పల్లెరఘునాథరెడ్డి ఒక వివాదరహితుడని ఆయన ఎవరిజోలికి పోరని అనవసరంగా ఆయన జోలికి రావద్దని వారు హెచ్చరించారు. తన విద్యాసంస్థల ద్వారా ఎంతోమందికి ఉపాధికల్పించి జాతీయస్థాయిలో ఎన్నో అవార్డులు పొందారని ఆయన తెలిపారు. జిల్లాలో పల్లెరఘునాథరెడ్డి ఎలాంటి సేవాభావం కలిగినవాడో అలాగే పుట్టపర్తి నియోజకవర్గంలోకానీ, రాష్ట్రంలో కానీ ఎవరిని అడిగినా ఆయన చరిత్ర ఎలాంటిదో చెప్తారన్నారు.

# వైద్యుల మాటల యుద్ధం

### - చోద్యం చూసిన ఉన్నతాధికారులు - ఆలస్యంగా వెలుగు చూసిన వైనం - వైద్యుల తీరుపై సర్వత్రా విమర్శలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరిగిన ఈ తంతు వ్యవహారంపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఘటన ఆలస్యంగా వెలుగు చూడడంతో వైద్యుల తీరు పట్ల వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చెందిన ఉన్నతాధికారుల ఎదుటనే వారు మాటల యుద్ధానికి దిగిన వైనం చోటుచేసుకుంది. ఆరోగ్యశ్రీ కి సంబంధించిన ఇన్సెంటివ్ అందించే విషయంపై ఇద్దరు ప్రధాన వైద్యుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఈ అంశంపై ఇన్సెంటివ్ అందించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సదరు వైద్యుడు మాట్లాడిన తీరుతో ఒక్కసారిగా మాటల యుద్ధం మొదలైంది. గతంలో వ్యవహరించిన తీరుపై సదర్ వైద్యుడు ప్రశ్నించడంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది.

### చోద్యం చూసిన ఉన్నతాధికారులు

ఉన్నతాధికారుల ఎదుటనే వైద్యులు మాటల యుద్ధానికి దిగిన కనీసం వారిని వారించే క్రమంగా కూడా అధికార యంత్రాంగం చర్యలు




చేపట్టకపోవడం పై సర్వత్రా విమర్శలు వెలువత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల చోటు చేసుకుంటున్న వ్యవహారాలపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి దుష్టశక్తుల ప్రమేయంతో ఆసుపత్రి గౌరవం దిగజారే విధంగా వ్యవహరిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి జరుగుతున్న వ్యవహారం సర్వత్ర విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### శ్రీరామి రెడ్డి తాగునీటి పథకం కార్మికులకు

# బకాయి వేతనాలు జమ చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకం కార్మికులకు 10 నెలల వేతనాలు, 35 నెల పిఎఫ్ బకాయిలు చెల్లించాలని, లీటర్ బేస్ విధానాన్ని రద్దు చేయాలని ,బడ్జెట్లో కేటాయింపులు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు యూనియన్ గౌరవాధ్యక్షులు జి ఓ బులు మాట్లాడుతూ గత 14 సంవత్సరాల కిందట నిత్యం కరువుకు గురయ్యే ఉమ్మడి అనంతపురం జిల్లాలో పి ఏ బి ఆర్ నుంచి కళ్యాణ దుర్గం, రాయదుర్గం ,బెలుగుప్ప, మడకశిర ,హిందూపురం, పెనుగొండ ,ప్రాంతాలకు దాదాపు 850 గ్రామాలకు తాగునీరు అందిస్తూ 600 మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. రాత్రి అనకా పగలనకా పనిచేస్తున్న కార్మికులకు వేతనాల కోసం సంవత్సరంలో మూడు దఫాలు సమ్మెలు చేయవలసిన దుస్థితి ఏర్పడిందని అందుకనే బడ్జెట్లో కేటాయింపులు చేయాలని కార్మికుల జీతాలు పిఎఫ్ సక్రమంగా చెల్లించాలన్నారు. ప్రయత్నంలో ఉన్నారు. ప్రభుత్వం నిత్యం కరువు



గురైన ఉమ్మడి అనంతరం జిల్లాకు తాగునీరు అందిస్తున్న శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకంను కాపాడుకోవాల్సిన అవసరం జిల్లా ప్రజలపై ఉందని తెలిపారు. ఈ నిరసనలో యూనియన్ జిల్లా కార్యదర్శి రాము, ట్రెజరర్ హెూన్నూరు స్వామి ,ప్రభాకర్ సోము ,చిక్కన్న హనుమంతరాయ ,నాగేంద్ర పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు .

## 15న విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ నిరసన దీక్ష

### పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి - మెడికల్ కళాశాల ప్రైవేటుకరణ ఆపాలి

### పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్కు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలి...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం గనేనాయక్ భవన్ లో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మార్చి 15న విజయవాడలో జరిగే నిరసన దీక్ష పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ జిల్లా ఉపాధ్యక్షుడు తరిమెల గిరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల విద్యారంగం పట్ల తీవ్రమైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. దానికి ప్రధాన నిదర్శనం ప్రభుత్వము అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు పూర్తి కావస్తున్న రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత విద్యలో పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను ఇప్పటిదాకా విడుదల చేయలేదు అందులో ప్రధానంగా పేద మధ్య తరగతి విద్యార్థులను చదువుకు దూరం చేయడం కోసమే రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు పట్ల తీవ్రమైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. ఈ విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకొని పెండింగ్లో ఉన్నటువంటి బకాయిలు విడుదల సాధన కోసం విద్యార్థులు ఐక్యం కావాలి. అదేవిధంగా యువగలం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్, మేము అధికారంలోకి వస్తే పీజీ చదువుతున్నటువంటి విద్యార్థులకు జీవో నెంబర్ 77 శాపంగా మారింది దీనివల్ల పీజీ చదువుతున్నటువంటి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నత విద్యకు చాలామంది వెనకబడినటువంటి వర్గాల విద్యార్థులు దూరం అవుతున్నారు మేము అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని హామీ ఇచ్చినటువంటి నారా లోకేష్ మూడుసార్లు అసెంబ్లీ సమావేశాలు జరిగితే ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు. నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీలను తీవ్రమైన వెనుకబాటుతనానికి గురి చేస్తూ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని



రద్దు చేస్తూ యూనివర్సిటీలో విద్యార్థుల సంఖ్య తగ్గడం ప్రధాన కారణమైన కామన్ పీజీ సెట్ ను ఈ ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత మరీ కొనసాగించడం అంటే చాలా దౌర్భాగ్యం కామన్ పీజీ సెట్ ను రద్దు చేయాలి ఏ యూనివర్సిటీ కి ఆ యూనివర్సిటీ పరీక్షల నిర్వహించుకునే అనుమతి ఇవాలన్నారు. అదేవిధంగా ఎన్ ఎం సి కు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి మెడికల్ కళాశాలలు నడపలేమని చెబుతూ రాసినటువంటి లేఖను ఉపసంహరించుకోవాలి ఆంధ్రప్రదేశ్ లో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను రద్దు చేయాలి జీవో నెంబర్-107,108 జీవోలను వెంటనే రద్దు చేయాలి రాష్ట్రవ్యాప్తంగా మధ్యలో ఆగిపోయిన మెడికల్ కళాశాలలను పున ప్రారంభించాలి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మార్చి 15వ తేదీన విజయవాడలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహించబోతున్నాం. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తూ విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు భీమేష్ ఉపాధ్యక్షులు సాయి, విజయ్,నాగభూషణ్, రాకేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# నింపాదిగా కొల్లగొట్టేశారు





**-650-2 లో అవినీతి తిమింగలాలు**
**-రూ.60 కోట్ల విలువైన భూమి హాంపట్**
**-ప్లంబర్స్ యూనియన్ ముసుగులో నిలువు దోపిడీ**
**-ముగ్గురు యూనియన్ నాయకుల జేబుల్లోకి 30 పైగా ప్లాట్లు**
**-ప్లాట్ అన్ని బినామీల పేరుతో కైంకర్యం**
**-యూనియన్ లో ఇద్దరు అన్నదమ్ములు**
**మరో మైనార్టీ నాయకుడే కీలక పాత్ర**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ప్లంబర్స్ యూనియన్.. యూనియన్ లోని ముగ్గురు వ్యక్తులు తమ యూనియన్‌కు కేటాయించిన ప్రభుత్వ భూమిని ఎలాగైనా కాజేయలని కుట్రలు పన్ని అందుకు ఊసరవెల్లి రాజకీయాలకు తెరలేపారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ గొడుగు పట్టణంలో తిట్టగా మారిపోయారు. తమకున్న తెలివితేటలను ఉపయోగించి 60 కోట్లు విలువచేసే భూమిని ప్లాట్లు వేసి బినామీ పేర్లతో నిలువు దోపిడీ చేసేశారు. ప్రస్తుతం భూమి ధర రూ 60 కోట్లకు పై మాటే. గత వైసిపి ప్రభుత్వం ఆ ముగ్గురు నాయకులు ఆ పార్టీ కండువాల కప్పుకొని భారీగా అవినీతి అక్రమాలకు తెర లేపారు. ఏకంగా ఆ యూనియన్ లోని ముగ్గురు నాయకులు 30 ప్లాట్లు పైగా బినామీ పేర్లతో పట్టాలు పొందగా వారికి సేకరించిన వైసిపి నాయకులకు బినామీల కింద నజరానాగా మరో 10 ప్లాట్లు కట్టబెట్టినట్లు తెలుస్తోంది. వీరందరికీ సహకరించిన తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్ కు మరో మూడు ప్లాట్లు బినామీ పేర్లతో ఇవ్వగా మిగిలిన ప్లాట్లు కొందరు సభ్యులకు తూతూ మంత్రంగా కట్టబెట్టి చేతులు దులుపుకున్న పరిస్థితి ధర్మవరం పట్టణంలో చోటుచేసుకుంది. దీంతో ప్లంబర్స్ లోని అసలైన అర్హులకు మొండి చేయి చూపి 2 ఎకరాల భూమిని కుక్కలు చింపిన విస్తరణ చేయడంతో పట్టణ ప్రజలు, కొందరు ప్లంబర్స్ యూనియన్ నాయకులు అధికార పార్టీపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. అలా పార్టీలను అడ్డుపెట్టుకొని దోచేసిన భూమే ధర్మవరం- బెంగళూరు ప్రధాన రహదారి పక్కన గల 650-2 సర్వే నంబర్ లోని రెండు ఎకరాల భూమి. ప్రస్తుతం ఈ భూమి ధర రూ. 60 కోట్లు ధర పలుకుతుండగా ఒక్కో సెంటు 60 లక్షల పై మాటే.

**యూనియన్ లో ఇద్దరు అన్నదమ్ములు దోచేశారా.....**

ప్లంబర్స్ యూనియన్ లోని ఇద్దరు అన్నదమ్ములతోపాటు, మరో మైనార్టీ చెందిన యూనియన్ నాయకులు కలసి భారీగా భూ దోపిడీకి పాల్పడ్డారు. ఈ ముగ్గురి చేతుల్లోకి దాదాపు 30 పైగా ప్లాట్లు బినామీల పేర్లతో దోచేయగా వీరికి గత ప్రభుత్వంలో సహకరించిన వైసిపి నాయకులు సైతం మరో 10 ప్లాట్లు కట్టబెట్టినట్లు తెలుస్తోంది. యూనియన్లలో అన్నదమ్ములైన ఒకరికి 23, 25, 26, 27, 31, 69, 47, 56, 19, 21 ప్లాట్లను అదేవిధంగా మరో సోదరుడు కి 14, 15, 16, 29, 41, 66, 48, 57, 58, 19, 28 ప్లాట్లను భార్యలు, అల్లుళ్లు, అత్తలు, మరదలు, సోదరీమణులు, తోడల్లుళ్లు, కూతుర్లు, మేనల్లుళ్లు, సోదరులు, స్నేహితులు తమ దగ్గర పనిచేసే దగ్గర వ్యక్తుల పేర్లు మీద బినామీ పొజిషన్ సర్టిఫికెట్లు పొంది దాదాపు రూ 20 కోట్ల విలువైన ప్లాట్లను దోచేసినట్లు రెవెన్యూ వర్గాల ద్వారా తెలుస్తోంది. మైనార్టీ వర్గానికి చెందిన మరో నాయకుడు 7, 12, 8, 13, 17, 22, 63, 71, 72 ప్లాట్లను తనతో పాటు తన భార్య తన దగ్గర పనిచేసే వర్కర్ల పేరుతో బినామీ పట్టాలు పొందినట్లు ఆ యూనియన్ సభ్యుల ద్వారా తెలుస్తోంది.

**అవినీతి అక్రమాల్లో వైసిపికి వాటాలు....**

ప్లంబర్స్ యూనియన్ లోని అవినీతి అక్రమాల్లో పూర్తిగా సహకార అందించిన వైసిపి నాయకులు కూడా దాదాపు పది ప్లాట్లు దాకా నజరానాగా యూనియన్ నాయకులు అందజేసినట్లు తెలుస్తోంది. 53, 24, 70, 61, 76, 30, 36, 38, 67, 73 ప్లాట్లను వైసీపీ నాయకులు పేర్లతో కొట్టేసినట్లు తెలుస్తోంది. అదేవిధంగా ప్రభుత్వ పరంగా అప్పట్లో సహకరించిన తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్ కూడా 21, 24, 66 పేర్లను బినామీ పేర్లతో పొంది వాటిని విక్రయించి భారీ ఎత్తున సొమ్ము చేసుకున్నట్లు సమాచారం.
ఈ భూమి ఎలా వచ్చింది. వీటి యజమానుల కు కోర్టు తీర్పు ఎలా వచ్చింది. వీరిని ఎవరెవరు బెదిరించారు అన్న దానిపై ప్రత్యేక కథనాలు

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**-లింగ సమానత్వం కోసం చర్యను వేగవంతం చేద్దాం :మేరీ**

**చెన్నేకొత్తపల్లి (మేజర్ న్యూస్)** మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో భాగంగా టింబక్టు కలెక్టివ్ ఆధ్వర్యంలో 600 మంది మహిళలు పాల్గొన్నారు. మరియు 250 మంది మహిళతో ర్యాలీ నిర్వహించి ఘనంగా ప్రారంభించారు.
ఇందులో భాగంగా మహిళలపై హింస చేయరాదని, మహిళలను ఉన్నతమైన చదువులు చదివించాలని, నాయకత్వంలో మహిళలు రాణించాలని నినాదాలతో పిలుపునిచ్చారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం టింబక్టు కార్యాలయం వద్ద నిర్వహించడం జరిగింది ఇందులో టింబక్టు కలెక్టివ్ చే నిర్వహించబడుతున్న కోపరేటివ్ అయిన మహాశక్తి సమైక్య అధ్యక్షులు , కల్పవల్లి, ధరణి, గ్రామసిరి, ప్రతిభ, అధ్యక్షులు , టింబక్టు కలెక్టివ్ వ్యవస్థాపకులు మేరీ, అసిస్టెంట్ డైరెక్టర్ సుకన్య , శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న , డి.ఎస్.పి హేమంత్ , సిఐ శ్రీధర్ , ఎస్ఐ సత్యనారాయణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రావడం జరిగింది.
ఈ కార్యక్రమంలో భాగంగా టింబక్టు కలెక్టివ్ వ్యవస్థాపకులు మేరీ మాట్లాడుతూ మహిళలు వివక్షతకు గురవుతున్నారు మరియు లింగ సమానత్వం లేక అవకాశాలు కోల్పోతున్నారు. కావున మహిళలందరూ ఏకమై లింగ సమానత్వం కోసం మరియు సాధికారత కోసం పనిని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏడి సుకన్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లింగ సమానత్వం కోసం ప్రపంచ స్థాయిలో జరిగే విశ్లేషణలో ప్రధానంగా విద్య, ఆరోగ్యం, రాజకీయం మరియు ఆర్థికపరమైన అంశాలను పురుషులతో పోల్చుకుని చూస్తారు ఇలా చూసినప్పుడు మన దేశంలో ఈ అంశాలలో మహిళలు చాలా వెనుకబడ్డారు. ఈ అంతరాన్ని పూరించాలంటే కనీసం ఐదు తరాలు పడుతుందన్నారు. కావున లింగ సమానత్వం కోసం చర్యను వేగవంతం చేయడానికి మనమందరం కలిసికట్టుగా ముందుకెళ్లాలి అన్నారుశ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ అయిన వి. రత్న మాట్లాడుతూ మహిళలకు రక్షణ కోసం చట్టాలు ఉన్నాయి. మీరు పని స్థలంలో కానీ బయట కానీ ఏవైనా సమస్యలు ఎదురైతే చట్టపరంగా మీకు నేను సహకారం అందిస్తానని తెలియజేశారు. మరియు మహిళల సాధికారత కోసం ఈ ప్రాంతంలోని మహిళల డిమాండ్లన్నీ ఒక మెమొరాండం తయారుచేసి ఎస్పీ గారికి మహిళా ప్రతినిధులు అందించారు.స్థానిక సిఐ శ్రీధర్ మాట్లాడుతూ పూర్వం మాతృస్వామ్య పరిపాలనలో సుభిక్షంగా ఉండే వాళ్ళము తరువాత పితృ స్వామ్య పరిపాలన రాకతో వివక్ష మరియు స్త్రీ పురుషుల మధ్య అంతరాలు ఏర్పడ్డాయని తెలియజేశారు.డి.ఎస్.పి హేమంత్ మాట్లాడుతూ టింబక్టు కలెక్టివ్ కార్యక్రమాలలో మహిళల సాధికారిత బలంగా కనిపిస్తుంది అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కో-ఆపరేటివ్ అధ్యక్షులు మరియు ప్రెసిడెంట్లు కార్యక్రమంలో అందరూ మాట్లాడుతూ మహిళల సాధికారత మరియు లింగ సమానత్వం కోసం మనమందరం కలిసికట్టుగా వేగంగా పనిచేయాలని అన్నారు. ఇందులో టింబక్టు కలెక్టివ్ అన్ని కార్యక్రమాల నుండి మహిళా ప్రతినిధులు మరియు సిబ్బంది పాల్గొని ఆట,పాటలతోటి, సాంస్కృతిక కార్యక్రమాల తోటి ఉత్సాహంగా , ఉల్లాసంగా, ఘనంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మంత్రి నారాలోకేష్‌కు కృతజ్ఞతలు

**- కదిరి లక్ష్మీనరసిరహస్వామి పాశ్యస్తం, వైభవాన్ని పెంచేందుకు మరింత కృషి**
**-స్వామి వారి కళ్యాణోత్సవానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు**
**-స్వామి రథోత్సవంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలి**
**- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**



**కదిరి, మేజర్‌న్యూస్ :** కదిరి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి నిర్వహించిన కళ్యాణోత్సవానికి రాష్ట్ర మంత్రి నారాలోకేష్ విచ్చేసిస్వామి వారికి ప్రభుత్వం పట్టు వస్త్రాలు సమర్పించడంపై కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మీడియా సమావేశంలో మాట్లాడారు. లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించడానికి అధికారులు, పుర ప్రముఖులు,అర్చకులు, పాత్రికేయులను అనుసంధానం చేసుకొని ముందుకెళ్తున్నామని తెలిపారు. కదిరి నరసింహస్వామి ప్రాశ్యస్తం, కదిరివైభవాన్ని పెంచడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత 2014-19 టిడిపి, బీజేపీ, జనసేన కూటమి పాలనలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున స్వామి వారికి పట్టు వస్త్రాలను సర్పించాలని కోరడం జరిగిందని తెలిపారు. అప్పటి నుంచి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పణ కార్యక్రమం వస్తోందని, తాము మూడు సంవత్సరాల కాలంలో ఆలయ ఆదాయాన్ని రూ. 80లక్షలు ఉన్న ఆదాయాన్ని 14కోట్లకు పెంచడం జరిగిందని, గత ప్రభుత్వ 5 ఐదేళ్ల కాలంలో కనీసం మూడుకోట్లఆదాయాన్ని పెంచేందుకు ఐదేళ్లు పట్టిందన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రిస్థాయి వారిని ఆహ్వానించామని, ముఖ్యమంత్రి బీజీ షెడ్యూల్ కారణంగా మంత్రి నారాలోకేష్‌ను ఆహ్వానించడం జరిగిందని, ఆహ్వానం మేరకు మంత్రి నారాలోకేష్ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరై స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని, ఓ వైపు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నా మంత్రి హాజరయ్యారని తెలిపారు. మంత్రికి కదిరి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. స్వామి వారికి కళ్యాణానికి అధికంగా మహిళా భక్తులు వస్తారని, ఎక్కడా కూడా ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆలయ ఈఓ, అధికారులకు సూచించామని, అందుకే స్వామికళ్యాణోత్సవాన్ని మహిళలు అధిక సంఖ్యలో వీక్షించేలా చూశామన్నారు. ఖాద్రీనృసింహాలయాన్ని టూరిజం సర్క్యూట్ కింద అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని, కదిరి నృసింహాలయం, వేమన సమాధి, బట్రేపల్లి వాటర్‌ఫాల్స్, తిమ్మమ్మమర్రిమాను, పుట్టపర్తి, లేపాక్షి, హార్సిలీహిల్స్ టూరిజం సర్క్యూట్ కింద అభివృద్ధికై నివేదికలు పంపామని, మంత్రి కూడా కృషి చేస్తున్నారన్నారు. కదిరి బ్రహ్మోత్సవాలను మరింత వైభవంగా నిర్వహిస్తామని, స్వామి బ్రహ్మరథోత్సవంలో పెద్ద ఎత్తున యువత పాల్గొనాలని కోరారు. కదిరి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మాట చెబితే మాటపై నిలబడడం మాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తాము అలవాటు చేసుకొన్నామని తెలిపారు. అలాగే గాండ్లపెంట మండలానికి హంద్రీనీవా జలాలను తీసుకొస్తామని తెలిపారు. గత వైసీపీ హయాంలో అమ్మఒడి పథకానికి కేటాయించిన నిధులకంటే అధికంగా నిధులను అమ్మకు వందనం పథకానికి కేటాయించామని, అలాగే మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండెర్లను అందిస్తున్నామని, వచ్చే రోజులలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తామని తెలిపారు. కళ్యాణోత్సవాన్ని విజయవంతానికి కృషి చేసిన పోలీస్, ఇతర శాఖల అధికారులు, పాత్రికేయులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఘనంగా జనసేన జిల్లా అధ్యక్షులు,

## అహుడ చైర్మన్ టిసి వరుణ్ జన్మదిన వేడుకలు

**జనసేన జిల్లా ఉపాధ్యక్షులు, బోయ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో అన్నదానం**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు, బోయ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ఆర్టీవో కార్యాలయం వద్దనున్న అందుల హాస్టల్ లో అన్నదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అహుడ చైర్మన్ టిసి వరుణ్ మాతృమూర్తి నీరజ విచ్చేసి భోజనం వడ్డించారు. జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకొని, రాజకీయంగా ఉన్నత పదవులు అధిరోహించాలని ఈశ్వర్ అభిలాషించారు.